




# విజయభాను








విశాఖపట్నం, గురువారం 16-11-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 63 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## సాంకేతికతను జోడించి
# వ్యవసాయం చేద్దాం

- ఆహార భద్రతకు వ్యవసాయం అవసరం..
- రైతులు మత్స్యపరిశ్రమ దిశగా దృష్టి సారించాలి..
- భవిష్యత్తు వ్యవసాయ రంగానిదే..
- ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు

- రైతులు ఆనందంగా జీవించాలి
- వ్యవసాయ వృద్ధి రేటును 15 శాతానికి పెంచాలి
- రాష్ట్రాన్ని ఆక్వా హబ్‌గా నిలపాలన్నదే ధ్యేయం
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



విశాఖపట్నం: వ్యవసాయమే ప్రజా జీవనానికి ప్రధాన మైనదని భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రోగ్రసివ్ ఫార్మర్, స్మార్ట్ ఫార్మింగ్ నినాదంతో విశాఖపట్నంలో అగ్రిటెక్ సమ్మిట్ 2017ను ఈ నెల 15 నుండి మూడు రోజులపాటు నిర్వహిస్తుంది. బుధవారం ఉదయం ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

### ఆహార భద్రతకు వ్యవసాయం అవసరం

ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడినవి తరువాయి 2లో





రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రైతులు ఆనందంగా జీవించాలనేదే తన తపన అని అన్నారు. రైతులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం వలన అదనపు ఆదాయం, మంచి భవిష్యత్తు పొందుతారని ఆయన అన్నారు. బిల్‌గేట్స్ ఫౌండేషన్ సహాయం చేసేందుకు ముందుకు రావడం ఈ విషయంలో సంతోషదాయకంగా ఉందన్నారు.

### వ్యవసాయ వృద్ధి రేటును 15 శాతానికి పెంచాలి

దేశంలో అత్యధిక సముద్రతీర ప్రాంతం కలదేశం భారతదేశమని, ఇప్పటికే అభివద్ధి రేటును సుమారు 12 శాతం సాధించడం జరిగిందని, దానిని 15 శాతానికి పెంచేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 6 పోర్టులున్నాయని, వాటిని త్వరలో 8 పోర్టులను అభివద్ధి చేస్తామన్నారు. 2022 నాటికి అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చి తరువాయి 2లో




# రాహుల్‌ను పప్పు అనొద్దు

## రాజకీయ పార్టీలకు ఈసీ సూచన

అహ్మదాబాద్: గుజరాత్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీని ఉద్దేశించి పప్పు అని వ్యాఖ్యలు చేయొద్దని ఎన్నికల కమిషన్ (ఈసీ) రాజకీయ పార్టీలకు సూచించింది. ఎన్నికల ప్రచారం, ప్రకటనల్లో పప్పు అనే పదాన్ని ఉపయోగించకుండా దానిపై నిషేధం విధిస్తున్నట్లు ఈసీ పేర్కొంది. ఓ రాజకీయ నాయకుడిని ఉద్దేశిస్తూ చేస్తున్న ఆ వ్యాఖ్య అమర్యాదకరంగా ఉంటుందని ఈసీ వ్యాఖ్యానించింది. రాహుల్‌గాంధీని విమర్శించే క్రమంలో ప్రతిపక్ష నేతలు ఎక్కువగా ఆయనను పప్పు అని సంబోధిస్తుంటారు.

ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రచారంలో ఆ పదాన్ని ఉపయోగించకుండా ఈసీ చర్యలు చేపట్టింది. భాజపా ఓ ప్రకటనలో భాగంగా ఈ పదాన్ని ఉపయోగిస్తూ ముద్రించింది. దాన్ని పరిశీలించిన ఈసీ పప్పు పదాన్ని తొలగించాల్సిందిగా ఆదేశించింది. ఎన్నికలకు సంబంధించిన ఏ ప్రకటన ఇచ్చే ముందైనా దాన్ని ఈసీకి చూపిస్తే.. అందుకు అనుమతిస్తూ ధ్రువీకరణ పత్రాన్ని ఇస్తుంది. పప్పు పదం అమర్యాదకరంగా ఉంది. అందుకే దాన్ని తొలగించమని ఈసీ కోరింది అని సీనియర్ తరువాయి 2లో

# విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్: విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య డిసెంబరు 5-27వ తేదీల మధ్య 8 వీక్లీ ప్రత్యేక రైలు సర్వీసులు అందుబాటులో ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే మంగళవారం ఓ ప్రకటనలో తరువాయి 2లో









# 16నుంచి పవన్‌కల్యాణ్ లండన్ పర్యటన

## 17న గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు స్వీకరణ



అమరావతి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఈ నెల 16 నుంచి మూడు రోజుల లండన్ పర్యటనకు వెళ్తున్నారు. అక్కడ ఇండియా, యూరోపియన్ బిజినెస్ ఫోరం (ఐఈబీఎఫ్) ఆధ్వర్యంలో ప్రదానం చేసే గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డును అందుకుంటారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని పార్టీ మీడియా ప్రతినిధి పి.హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న అక్కడకు చేరుకుని తరువాయి 2లో

# శాసనమండలి చైర్మన్‌గా ఫరూక్ బాధ్యతల స్వీకరణ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్‌గా ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఈ స్థానంలో ఎ.చక్రపాణి ఉన్నారు. ఆయన ఎమ్మెల్సీ పదవీకాలం గత మే నెలలో ముగియడంతో చైర్మన్ సీటు ఖాళీ అయ్యింది. 2011లో గవర్నర్ కోటాలో తరువాయి 2లో

## టేకిట్ ఈజీ




ఆ ముహూర్తానికి చాలా కమిట్మెంట్లున్నాయి... పెళ్ళిళ్ళు అన్నీ ఆన్లైన్ లైవ్ లో చేస్తున్నా... మీకు అంగీకారం ఐతే పేరు నమోదు చేసుకోండి !!

# కోస్తాకు వాయుగుండం ముప్పు

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం .. ఉత్తర కోస్తాలో విస్తారంగా వర్షాలు

## వాతావరణ శాఖ హెచ్చరిక

విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. దీంతో కోస్తాకు వాయుగుండం ముప్పు ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా ఉత్తరాంధ్ర, ఒడిశా వైపు అల్పపీడనం పయనిస్తోందని.. అల్పపీడనం మరింత బలపడినట్టు వాతావరణం కేంద్రం తెలిపింది. అది వాయుగుండంగా మారి మచిలీపట్నానికి 230 కి.మీ.. విశాఖకు దక్షిణంగా 300 కి.మీ, గోపాల్ పూర్‌కు 500 కి.మీ దూరంలో కేంద్రీకృతమైనట్టు అధికారులు తెలిపారు.

రానున్న 24 గంటల్లో వాయుగుండం ఈశాన్య దిశగా పయనించనుంది. దీంతో ఉత్తర కోస్తాలో విస్తారంగా వర్షాలు పడతాయని, అక్కడక్కడ భారీ వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి 45 నుంచి 50 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని.. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది.



# ఆరోగ్యానికి కోడి గ్రుడ్లు ఎంతో మేలు



గాజువాక: ఆరోగ్యానికి కోడి గ్రుడ్లు ఎంతో మేలు చేస్తాయని, తక్కువ ఖరీదు ఎక్కువ పోషకాలు కల్గినవి కోడు గ్రుడ్లు అని వాటిని విరివిగా తీసుకోవాలని, వీటిపై విద్యార్థులు మరింత అవగాహన కల్గిఉండాలని గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. మహిళలకు గ్రుడ్ల వినియోగంపై అవగాహన కల్పించే నిమిత్తం జాతీయ గుడ్ల సమన్వయ కమీటీ (నెక్) ఆద్వర్యంలో ఇటీవల నెక్ జాతీయ కార్యవర్గ సభ్యులు భరిణికాన రామారావు, స్థానిక నెక్ నాయకలు సంయుక్తంగా నిర్వహించిన పోటీలలో గాజువాక నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినిలు, విద్యార్థులు ఎంతో ఉత్యాహంగా పాల్గొన్నారు. రెండు పాఠశాలల నుంచి 210 మంది విధ్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. వీరిలో విజేతలుగా గెలుపొందిన వారికి బుధవారం చిత్రపటాలతో కూడిన ప్రశంసా పత్రాలను పాఠశాలలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గాజువాక స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను మా పాఠశాలలో నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

నెక్ జాతీయ కార్యవర్గ సభ్యులు భరిణికాన రామారావు మాట్లాడుతూ నెక్ వ్యవస్థాపకులు పద్మశ్రీ బి.ఆర్.రావు జయంతి సందర్భంగా ఏటా నవంబర్ ఆరవ తేదీన నెక్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులపై అవగాహన సదస్సు



అచ్యుతాపురం: విపత్తులు సంభవించినపుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో అనే అంశంపై బుదవారం బ్రాండిక్స్ పరిశ్రమలో అవగాహన సదస్సు నిర్వహించారు. పరిశ్రమలలో ప్రమాదాలు జరిగినప్పుడు అలాగే విపత్తులు సంభవించినపుడు విపత్తు నిర్వహణ పద్దతులు పాటించాలని ఈ సదస్సులో పాల్గొన్న పలువురు వక్తలు సూచించారు. బ్రాండిక్స్ సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రఘుపతి వీరాస్వామి హుద్ హుద్ తుఫాన్ సమయంలో బ్రాండిక్స్ పరిశ్రమ ఎదుర్కొన్న పరిస్థితులను సంస్థ చేపట్టిన విపత్తు నిర్వహణ పద్ధతులను వివరించారు. ఈ సదస్సులో బ్రాండిక్స్ అపెరల్ పార్క్‌కు చెందిన పలు సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు.

# సన్ స్కూల్ లో లీగల్ అవర్నేస్

భీమునిపట్నం భీమిలి మండల లీగల్ కమిటీ వారు లీగల్ అవర్నేస్ కార్యక్రమం సన్ స్కూల్ లో ఈ రోజు జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిలుగా భీమిలి నాలుగవ మెట్రో పాలిటిన్ మేజిస్ట్రేట్ కె మురళీమోహన్ ,ఆరవ మెట్రో పాలిటిన్ మేజిస్ట్రేట్ ఎం.సుదారాణి పాలుగొని విద్యార్థులకు పి.ఓ.సి.ఎస్ . ఓ ఏక్ట్ గురించి అవగాహన కలిపించారు .అదేవిదంగా విద్యార్థులందరూ సమాజంలో ముఖ్యముగా ఆడపిల్లలు ఎదురుకుంటున్న సమస్యలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గౌరి వివరించారు. సన్ స్కూల్ కర్రెస్పాండెంట్ కైతపల్లి. శ్రీనివాసరావు మాటలాడుతూ విద్యార్థులంతా న్యాయమూర్తులు సూచించిన విషయాలను శ్రద్ధగా గ్రహించి బావితరాల వారికి ఆదర్శంగా ఉండేటట్లు చట్టాన్నిపరిరక్షిస్తూ మంచి పవురులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి భీమిలి సినియర్ న్యాయ వాదులు, బార్ అసోసియేషన్ మెంబెర్స్, సన్ స్కూల్ విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు .

# జాతీయ స్థాయి వెటరన్ అథ్లెటిక్స్ పోటీలకు ప్రముఖన్యాయవాది

## అథ్లెటిక్ అండిబోయిన లక్ష్మి



గాజువాక: ఇటీవల విశాఖలో జరిగిన వెటరన్ అథ్లెటిక్స్‌పోటీలలో బంగారు పథకాన్ని కైవసం చేసుకున్న గాజువాక ప్రాంత వాసి న్యాయవాది, అథ్లెటిక్ అండిబోయిన లక్ష్మి జాతీయ స్థాయి వెటరన్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్నారు. ఈ నెల 17, 18,19 తేదీలలో జగదల్‌పూర్ (చత్తీస్‌గఢ్)లో 2వ ఓపెన్ జాతీయ స్థాయి వెటరన్ పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు ఆమె వెళుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం గాజువాకలో జరిగిన ఒక కార్యక్రమంలో విశాఖ జిల్లా వెటరన్ అథ్లెటిక్స్ అషోసియోషన్ కార్యదర్శి, ఆంద్రప్రదేశ్ మాష్టర్స్ అథ్లెటిక్స్ అషోసియోషన్ ప్రధాన కార్యదర్శి మంగ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జగదల్‌పూర్ (చత్తీస్‌గఢ్)లో జరగనున్న 2వ ఓపెన్ జాతీయ స్థాయి వెటరన్ పోటీలలో గాజువాక నుంచి ప్రముఖ న్యాయవాది అండిబోయిన లక్ష్మి పాల్గొంటున్నట్లు తెలిపారు. వాకింగ్, రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ తదితర విభాగాలలో 30సం. వయసు నుంచి 100సం. వయసు ఉన్న వారు క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఈ పోటీలలో నగరం నుంచి 50మంది, గాజువాక నుంచి 30మంది పాల్గొంటున్నట్లు తెలిపారు. ఉక్కు కార్మికులు, అధికారులు, విశాఖపోర్టు, రైల్వేస్, ఆర్.టి.సి, ఎల్.ఐ.సి, టీచర్స్, న్యాయవాదులు, డాక్టర్లు, ప్రోపెసర్స్, పి.ఇ.టిలు పోటీలలో పాల్గొనేందుకు వెళుతున్నట్లు తెలిపారు. డాక్టర్ కె.బాబురావు, ఎం.రామారావు, అండిబోయిన అప్పారావు, కె.వీరభద్రరావు, డి.రమణారావు, ఎ.సన్యాసిరావు, ఎం.భాస్కర్‌రావు, వి.అప్పారావు, కన్నయ్య్, ఎం.కోదండరావు, సి.హెచ్ అప్పలరాజు, యు.సోంబాబు, అన్సారి, మోహన్‌కుమార్, కె.ఎ.మూర్తి, బి.వి.శ్రీరామమూర్తి, మోఘూప్రసాద్, డా.చక్రవర్తి, ఆర్.జయభీం, టి.డి.శశికుమార్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు.

# సుపరిపాలన అందించండి

## -సిటీ పాస్టర్స్ ఫెలోషిప్



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శివపార్వతిని కాకినాడ సిటీ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు బుధవారం కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ బిషప్ జ్యోతికుమార్ రెడ్డి కమిషనర్‌తో మాట్లాడుతూ స్మార్‌సిటీలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి సుపరిపాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవ.జాకబ్, రెవ.జోసఫ్ బెన్ని, రెవ.శ్యాంసన్, రెవ.జాన్‌ప్రసాద్, రెవ.పాల్ రాజ్ కమల్ ,బ్రదర్ సిలాస్ పాల్ ,రెవ.ఎంవిపి విజయకుమార్, కాకినాడ ఫెలోషిఫ్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# వ్యవసాయమే ప్రధానం : ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

అన్నారు. ఇప్పటికి 65శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఉంటూ వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్నారని చెప్పారు. ఆహార భద్రతకు వ్యవసాయం అవసరమని చెప్పారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయని, వాటికి అనుగుణంగా ఆహార పంటలను పండించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వ్యవసాయానిక అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.

మధ్యదళారీ వ్యవస్థను రూపుమాపాలి

ప్రస్తుతం వ్యవసాయం చేపట్టడం కొంత వరకు కష్టంగా ఉందని ఆ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రైతులు లాభాలను పొందలేకపోతున్నారని, మధ్యదళారులు లాభాలను పొందుతున్నారని అన్నారు. ఈ వ్యవస్థ రూపుమాపాలని అన్నారు. ఇందుకుగాను రైతులకు మంచి విత్తనాలు సరఫరా చేయడంతోపాటు నిరంతర విద్యుత్, సాగునీరు అందించాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, గ్రామీణ రహదారులు, గిడ్డంగిలు, కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయాలని, రిఫ్రిజిరేటర్ వాన్స్ ఉండాలని ఉపరాష్ట్రపతి అన్నారు. రైతులకు సులభతరంగా రుణాలు అందాలని అన్నారు. రైతన్నలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వాణిజ్య పంటలను ఎక్కువగా పండిస్తుంటే నేల సారం పెరిగి అధిక దిగుబడి వస్తుందన్నారు.

రైతులు మత్స్యపరిశ్రమ దిశగా దృష్టి సారించాలి

రైతులు వ్యవసాయంతోబాటు ఇతర వాణిజ్య పంటలు పండిస్తూ తీరప్రాంతంలో ఉన్నవారు మత్స పరిశ్రమ దిశగా మార్పు సాదించడం కొంత సంతోషించదగినదే. అంతేకాకుండా పెరటికోళ్ల పెంపకం, గోసంపద పెంచడం తదితర అనుబంధ రంగాలతో ఆదాయ మార్గాలు పెరుగుతాయని అన్నారు. భూసార ఆరోగ్య కార్డులు, కిసాన్ కార్డులు రైతులకు అందచేయడం ద్వారా మెరుగైన వ్యవసాయక లాభాల విషయాలు తెలుసుకుని సాగులో అధిక దిగుబడి సాధించగలరని అన్నారు. రైతన్న బహుళ ప్రయోజనాలకు నదుల అనుసంధానం గురించి ప్రయత్నించి సత్ఫలితాలు సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం ద్వారా పురోగతి సాధించవచ్చునని అన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న ఈ - నామ్ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా వ్యవసాయ మార్కెట్లు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయాన్ని సంస్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, శాస్త్రజ్ఞులు, అధికారులు, రైతులు కలసికట్టుగా కృషి చేయాలని అన్నారు.

# వ్యవసాయమే ప్రధానం : సీఎం చంద్రబాబు

దిద్దడమే నా లక్ష్యమన్నారు. చిన్న, మధ్య తరగతి రైతుల సామర్ధ్యాన్ని పెంపుచేసేందుకు కృషి చేస్తామన్నారు. వ్యవసాయాన్ని ఇతర రంగాలతో అనుసంధానం చేసి రాష్ట్రాన్ని ఉద్యానహబ్‌గా మార్పుచేయుటకు కృషి చేస్తామన్నారు.

రాష్ట్రాన్ని ఆక్వా హబ్‌గా నిలపాలన్నదే ధ్యేయం

ప్రపంచంలోనే మత్స్య రంగంలో మంచి ఆక్వా హబ్‌గా ఏపీని నిలపాలని యోచిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయ రంగంలో సూక్ష్మ పోషకాలను ఉచితంగా అందిస్తున్నామని, సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని పెద్ద ఎత్తున చేపడతామని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ జోన్లను ఏర్పాటు చేసి, ఐయోవా స్టేట్ యూనివర్శిటీ సహకారంతో మెగా సీడ్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. వ్యవసాయాన్ని వాణిజ్య వ్యవసాయంగా అభివృద్ధి చేయడమే తమ ఆకాంక్షగా పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపడుతున్నామని అన్నారు. రైతు వ్యవసాయాబివృద్ధికి రూ. 11 కోట్ల సాయంమందించనున్నట్లు తెలిపారు.

బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఆసియా విభాగం వ్యవసాయ విభాగం హెడ్ పూర్వి మెహత మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ట్రాన్స్‌ఫార్మింగ్ ఆలోచనలకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం అభినందించతగ్గ పరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు గంటా శ్రీనివాసరావు, పి. మాణిక్యాలరావు, పార్లమెంటు సభ్యులు డాక్టర్ కంభంపాటి హరిబాబు, అవంతి శ్రీనివాసరావు, సిఐఐ అధ్యక్షులు శోభనా కామినేని, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, కమిషనర్ డాక్టర్ ఎం. హరిజవహర్‌లాల్, ఉద్యానవన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పవన్‌కల్యాణ్ లండన్ పర్యటన

17న ఉదయం జీపీ హిందూజాతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం వెస్ట్ మినిస్టర్ పోర్టుక్యూలిస్ హౌస్ ఆఫ్ పార్లమెంటులో జరిగే భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి అవకాశాలు అనే అంశంపై జరిగే సభలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం బ్రిటన్ పార్లమెంట్ హౌస్ ఆఫ్ లార్డ్‌లో జరిగే ఐఈబీఎఫ్ అవార్డుల ప్రదానం, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ మీట్ న్యూ ఇండియా కార్యక్రమాలకు హాజరవుతారు. 18న వెస్ట్‌మినిస్టర్ ఎడ్యుకేషన్ సెంటర్‌లోని కింగ్స్ మెడికల్ కళాశాలలో యూరోప్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులతో సమావేశమవుతారు.

# రాహుల్‌ను పప్పు అనొద్దు

భాజపా నేత ఒకరు తెలిపారు. గుజరాత్‌లో డిసెంబరు 9, 14 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబరు 18న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలోనే భాజపా, కాంగ్రెస్ నేతలు జోరుగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ తరపున ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ పాల్గొంటుండగా.. భాజపా తరపున పలువురు కేంద్రమంత్రులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

# శాసనమండలి చైర్మన్‌గా ఫరూక్ బాధ్యతల స్వీకరణ

ఎంపికైన చక్రపాణి.. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లారు. ఇదిలా ఉంటే మాజీ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ జులైలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా ఎంపికయ్యారు. నంద్యాల నియోజకవర్గం నుంచి ఆయన్ని ఎమ్మెల్సీగా ఎంపిక చేశారు. కచ్చితంగా ముస్లింను రాష్ట్ర శాసనమండలి చైర్మన్‌ను చేస్తానని నంద్యాల ఉపఎన్నిక సందర్భంగా ముస్లింలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. అన్నమాట నిలబెట్టుకున్నారు.

శాసనమండలి చైర్మన్ పదవికి మంగళవారం ఫరూక్ నామినేషన్ వేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ మంత్రులు యనమల రామకృష్ణుడు, నారా లోకేష్‌తో పాటు మరో పది మంది ఎమ్మెల్సీలు సంతకాలు చేశారు. ఈ పదవికి ఫరూక్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. బుధవారం మండలి చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన ఫరూక్.. తక్షణమే బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా నంద్యాలకు చెందిన ఫరూక్.. 1983లో నంద్యాల మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. ఆ తరవాత 1985-88, 1999-2004 కాలంలో రాష్ట్ర మంత్రిగాను సేవలందించారు.

ఇదిలా ఉంటే.. మండలి చీఫ్ విప్‌గా టీడీపీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్ నియమితులయ్యారు. అలాగే డొక్కా మాణిక్య వర్రపసాద రావు, బుద్ధ వెంకన్న, రామ సుబ్బారెడ్డి, షరీఫ్‌లను శాసనమండలి విప్‌లుగా నియమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు.

# విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

తెలిపింది. రాజమహేంద్రవరం, విజయవాడ, వరంగల్ మార్గంలో ఇవి రాకపోకలు సాగిస్తాయి. విశాఖపట్నం-తిరుపతిల మధ్య డిసెంబరు 4-26 వరకు మరో 8 ప్రత్యేకరైలు వీక్లీ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. విశాఖపట్నం నుంచి కేరళలోని కొల్లంకు వారానికి రెండ్రోజులు తిరిగే ప్రత్యేక రైలు సర్వీసుల్ని జనవరి 8 వరకు పొడిగించారు.

# నాలుగు విడతల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు - పెద్దఎత్తున ఒకేసారి చేపట్టేందుకు ఏర్పాట్లు



**- మరుగుదొడ్లపై ఇంటింటి సర్వే పక్కాగా జరగాలి**

**- వేల్యుయేషన్ సర్టిఫికేట్ల జారీలో జాప్యాన్ని సహించం**

**- టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశాలు**

విజయనగరం : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మరుగుదొడ్లకు వేల్యుయేషన్ సర్టిఫికేట్ల జారీలో జాప్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీని కారణంగా లబ్దిదారులకు తొలివిడత చెల్లింపుల్లో కూడా జాప్యం జరుగుతోందని ఇకపై జిల్లాలోని ఏ మండలంలోనైనా ఈ సర్టిఫికేట్ల జారీలో జాప్యం జరిగితే సంబంధింత అధికారులు, సిబ్బందిపై చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. నిర్మాణం ప్రారంభించిన మరుగుదొడ్లకు తొలివిడత చెల్లింపులు చేసేటపుడు కౌంటర్ తనిఖీలు అవసరం లేదని వేల్యుయేషన్ సర్టిఫికేట్ ఆధారంగా చెల్లింపులు చేయవచ్చన్నారు. ఈ సర్టిఫికేట్లు జారీచేసే అధికారం అన్ని శాఖల మండల స్థాయి ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించామన్నారు. సాలూరు మండలంలో యీ సర్టిఫికేట్ల జారీలో జాప్యం కారణంగా చెల్లింపులు నిలిచిపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లాపరిషత్ సిఇఓ వెంకటేశ్వరరావును కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి 15 నాటికే జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినందున ఈ మేరకు ఓ.డి.ఎఫ్. లక్ష్యాల సాధనకు ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులు కృషిచేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ బుధవారం మరుగుదొడ్ల నిర్మాణంపై టెలికాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు.

జిల్లాలో ఇంకా మిగిలివున్న మరుగుదొడ్ల నిర్మాణాలను పెద్దఎత్తున నాలుగు విడతల్లో ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. నవంబరు 21, 22, 29,30 తేదీల్లో నాలుగు విడతల్లో నిర్మాణాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. డిశంబరు 15 నాటికి జిల్లాలో నిర్మించాల్సిన మరుగుదొడ్ల నిర్మాణాలన్నీ ప్రారంభం కావాలన్నారు. జిల్లాను ఓ.డి.ఎఫ్.గా ప్రకటించిన తర్వాత మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రోత్సాహక మొత్తాలు అందించే అవకాశం వుండదని, అందువల్ల ఆయా కుటుంబాలన్నీ డిశంబరు 15వ తేదీ లోగా నిర్మించేలా చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లాలోని 353 గ్రామాల్లో పది శాతం కంటే తక్కువగా మరుగుదొడ్లు ఉన్నట్లు గణాంకాల ప్రకారం తెలుస్తోందని, 1986 నుండి నేటి వరకు గతంలో ఎన్నో పథకాల ద్వారా మరుగుదొడ్లు నిర్మించినందున వాస్తవానికి ప్రతి గ్రామంలో 20 నుండి 30శాతం కనీసం మరుగుదొడ్లు వుండే అవకాశం ఉందని, యీ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిసస్థితిని తెలుసుకొనేందుకు 353 గ్రామాల్లో 1.51 లక్షల కుటుంబాలపై ఇంటింటికి వెళ్లి సర్వే చేపడుతున్నారని, మంగళవారం ప్రారంభమైన యీ సర్వే గురువారం వరకు జరుగుతుందన్నారు. ఈ సర్వే తర్వాత జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లపై వాస్తవ పరిస్థితి తెలుస్తుందన్నారు. జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఇళ్లలో స్థలం లేని కుటుంబాలకు సామాజిక మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు. జిల్లాలో ఒక్కొక్కటి రూ.6 లక్షల వ్యయంతో 450 సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదించామన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పలు పథకాల ద్వారా మంజూరు చేసిన ఇళ్లనిర్మాణాన్ని నవంబరు 27 నాటికి ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా నిర్మాణాలకు ఇసుక సమస్య వుంటే సంబంధిత ఆర్‌డిఓల దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. తమ డివిజన్ పరిధిలోని ఎక్కడ ఇసుక సమస్య ఏర్పడినా వాటిని పరిష్కరించి ఇసుక అందుబాటులో వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. విజయనగరం ఆర్‌డిఓ కార్యాలయంలో ఇసుక సమస్యలను పరిష్కరించేందుకు ఒక సెల్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ మాట్లాడుతూ మండలంలోని తహశీల్దార్లు, విఆర్‌ఓలు, ఇతర సిబ్బంది నిర్ణీత సంఖ్యలో మరుగుదొడ్ల నిర్మాణం బాధ్యతను తీసుకొని వాటిని పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ స్థాయిలో నిర్వహించే సర్పంచ్‌ల అవగాహన సదస్సులకు ఆయా మండలాల్లోని సర్పంచ్‌లంతా తప్పక హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని ఇఓఆర్‌డిలను డి.పి.ఓ. సత్యనారాయణ కోరారు. మరుగుదొడ్లు నిర్మించుకొనే స్వయంశక్తి సంఘాల మహిళలకు తగిన ఆర్థిక సహాయం అందించేలా వెలుగు సిబ్బంది చర్యలు చేపట్టాలని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్బారావు కోరారు. సమావేశంలో గ్రామీణ నీటిసరఫరా విభాగం ఎస్.ఇ. రమణమూర్తి, డ్వామా ఏపిడి ఇందిరా రమణ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి మార్కెట్ కమిటి పాలకవర్గ కమిటి సమావేశం

భీమునిపట్నం భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటి పాలక వర్గ సమావేశం భేమిలి ప్రధాన కార్యలయంలో జరిగింది. మార్కెట్ కమిటి చైర్మెన్ కోరాడ నాగభూషణరావు అద్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తగరపువలసలో రైతుబజార్,మరియు చెక్ పోస్టులలో షెల్టేర్స్, రైతులకు అందుబాటులో ఉండేవిదంగా విత్తనాలు, సీడ్‌లు భీమిలి మార్కెట్ యార్డ్ లో అమ్మడానికి యుద్ధ ప్రాతిక మీద యార్డ్‌ను నిరిమిస్తున్నాం అని ఆయన అన్నారు. అలాగే భీమినిపట్నంలో మార్కెట్ యార్డ్‌లో ఆఫీసు నిర్మాణంకు, కాంపౌండ్ నిర్మాణంకు, ఔదీవీ రోడ్స్, మొదలైన సదుపాయాలు కోసం 190 లక్షలు మరియు పద్మనాభం మార్కెట్ యార్డ్ గోడౌన్స్ ,కాపౌండ్ వాల్, రోడ్స్, కోల్డ్ స్టోరేజ్ లకు 435 లక్షలతో అభివృద్ధి చేయుటకు సమావేశంలో తీర్మానించి. ప్రతిపాదనలు పంపారు. రైతులకు పొలము వరకు రోడ్లు వేయాలని డైరెక్టర్లు సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశానికి పాలకవర్గ సభ్యులు, వైసు చైర్మన్ గొర్రిపాటి. పెదఎర్రినాయుడు, కార్యాలయం కార్యదర్శి బి.చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డుకు నిధులు బహూకరణ

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్ విభాగం పూర్వ ఆచార్యులు చాగరి శశికళ తన తల్లిదండ్రులు చాగరి నవనీత, నారాయణ రెడ్డిల జ్ఞాపకార్థం అవార్డును ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం రూ 1.5 లక్షలు డి.డిని వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావుకు అంద జేశారు. గ్రంధాలయ సమాచార శాస్త్ర విభా గంలో ప్రథములుగా నిలచిన విద్యార్థిని ఈ అవార్డును బహూకరించాలని కోరారు. విద్యా ర్థులను ప్రోత్సహించే విధంగా అవార్డును ఏర్పాటు చేసి, నిధులు అందించిన ఆచార్య శశికళను వీసీ నాగేశ్వర రావు అభినందించారు.



డిడిని వర్సిటీ వీసీ నాగేశ్వర రావుకు అందిస్తున్న ఆచార్య శశికళ

# హెల్త్ డేటాతో గీతం 'హ్యాపీ క్యాంపస్' రూపకల్పన

## వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు



విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని బోధన, బోధనేతర సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి గీతం హెల్త్‌డేటాఉ రూపొందిస్తామని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు తెలిపారు. గీతం ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక వైద్య పరీక్షా శిబిరాన్ని బుధవారం తేది: 15-11-2017 న మఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఆయన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజుతో కలిసి స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని దాదాపు 1500 మందికి పైగా బోధన, బోధనేతర సిబ్బంది ఆరోగ్య సమాచారాన్ని ఇకపై ఎప్పటికప్పుడు సమీక్షించి వారికి వ్యక్తిగతంగా సూచనలు, సలహాలు అందించడానికి ఈ డేటాబేస్ ఉపయోగపడగలదని వైస్-ఛాన్సలర్ పేర్కొన్నారు. స్మార్ట్‌సిటీగా రూపొం దుతున్న విశాఖనగరంలో ఈ తరహా వైద్య సమాచారం సంస్థలకు అవసరమని గుర్తించి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సహకారంతో హెల్త్ డేటాబేస్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గీతం ను హ్యాపీ క్యాంపస్ గా కూడా చూడాలన్నది తమ ఆకాంక్ష అన్నారు. కార్యక్రమాన్ని గీతం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు పర్యవేక్షించారు.

# 17న పద్మనాభ స్వామివారి మెట్ల దీపోత్సవం



సింహాచలం : పద్మనాభం గ్రామంలో కొలువై వున్న అనంత పద్మనాభస్వామి వారి ఆలయంలో రేపు అంటే నవంబర్ 17వ తేదీన మెట్ల దీపోత్స వం కార్యక్రమంనకు సింహాచలం కార్య నిర్వా హణాధికారి కోడూరి అచ్చుత రామ చంద్ర మోహన్ ప్రత్యేక ఏర్పాట్లు చేయిస్తున్నారు . ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆయా విభాగాల అధికారులకు వారి వారి విధులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదే శాలు జారిచేశారు . సింహాచలం దేవస్థానం ప్రాధాన అర్చక స్వాములు గొడవర్తి గోపాల కృష్ణ, శ్రీనివాసా చార్యులు కలసి పద్మనాభ స్వామివారి స్థల పురాణం గూర్చి వివరిస్తూ కొండకు దిగువన కుంతి మాధవస్వామి ఆలయం ఉందని ఈ రెండు ఆల యాల గురించి పురాణ ప్రసిద్ధమైన స్థల పురా ణాలున్నాయన్నారు. మహాభారత సమయంలో పాండవులు అజ్ఞాతవాసం చేస్తున్న ప్పుడు శ్రీకృష్ణుని ప్రార్థించి, తమకు కర్తవ్య బోధ చేయమని ప్రార్థించారు. అప్పుడు భగవానుడు తాను పద్మనాభుని అంశంతో కొలువై కర్తవ్య బోధ చేస్తానని, ఇక్కడ వ్యక్తావ్యక్త రూపంలో కొలువైనట్లు స్థలపురాణం చెబుతోంది. అలాగే కొండ దిగువన ఉన్న కుంతి మాధవ స్వామి ఆల యానికి సంబంధించీ ఓ స్థలపురాణం ఉంది. కుంతీ దేవి ఇక్కడ మాధవుని విగ్రహ ప్రతిష్ట చేసినందువల్ల స్వామికి కుంతీ మాధవస్వామి అనే పేరు వచ్చినట్లు చెబు తారు. భక్తులు ముందుగా కుంతీ మాధవ స్వామిని దర్శించుకుని, అనంతరం కొండపై నున్న అనంత పద్మనాభస్వామిని దర్శించు కుంటారు. ఇది అనాదిగా కొనసాగుతున్న ఆచారం.

అనంత పద్మనాభునికి వ్యక్తావ్యక్తరూపం, స్వయంభువు. ఆదిశేషునిపై పద్మ నాభుడు శంఖు చక్రధారియై, లక్ష్మీదేవి సహితంగా కొలువైయ్యాడు. ఈ విశేషాలన్నీ అవ్యక్తంగా ఉంటాయన్నారు. అనంత చతుర్దశి రోజు వైభవంగా చేస్తుం టారు. ఈ కొండపైకి చేరుకోవాలంటే మొత్తం 1278 మెట్లను ఎక్కాలి.దారిలో 423 మెట్లు వద్ద, 850 మెట్టు వద్ద విశ్రాంతి పందిళ్ళున్నాయి. కొండపై నుంచి చూస్తున్నప్పుడు, చుట్టుపక్కలనున్న పచ్చని ప్రకృతి సౌందర్యం మనసులను ఆహ్లాద పరుస్తుంటుందమీ ఆయన తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ



విశాఖపట్నం : 37వవార్డు పరిధిలో గల న్యూ శ్రీనివాసనగర్ గ్రామంలో వార్డు కార్యనిర్వాహక కార్యదర్శి బోకం స్వామి నాయుడు ఇంటి వద్ద బుధవారం వార్డు తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు గంకల అప్పారావు ఆధ్వర్యంలో వార్డు కమిటీ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమం లో ముందుగా స్వర్గీయ అన్న నంద మూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 67 ఏళ్ళ వయసు ఉన్న దేశ విదేశాలు తిరిగి అనేక కంపెనీలను మన రాష్ట్రానికి తీసుకురావటానికి అయన చేస్తున్న కృషి అభినందనీయం అని అయన అడుగుజాడల్లో నడుస్తున్న అయన తనయుడు నారాలోకేష్‌కి కూడా వార్డు తరపున అభినందనలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అవల నారాయణ స్వామి, వార్డు మాజీ అధ్యక్షులు టేకేటి పాపయ్య, బోకం స్వామి నాయుడు, జిల్లా సెల్ వైస్ ప్రెసిడెంట్ జయ వర్మ, డోకల కృష్ణ, సిరసపిల్లి సత్యనారాయణ రాజు, రొంగలి మహేశ్వరావు, కామిరెడ్డి నాయుడు, గురు ఈశ్వరరావు, ఆకుల వెంకట్రావు, మిలట్రీ నాయుడు, ఈతలపక చంటి, గోలమాల అప్పారావు గుమ్మిడి కుమారస్వామి, మోర్త గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌హెచ్‌సి నిర్వహణకై నిధులు కేటాయించాలని మరియు నూతన పరికరాలు సమకూర్చాలని గౌరవనీయులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మాత్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ని ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్‌తో కలిసి వినతి పత్రం సమర్పించడమైనది.

# ఇఎన్‌సి చీఫ్‌ను అభినందించిన ఏయూ వీసీ

## ఏయూ-నేవీ సంయుక్త విద్యా కార్యక్రమాలు కొనసాగించాలి



కరంబీర్ సింగ్‌ను సత్కరిస్తున్న వీసీ నాగేశ్వరరావు

విశాఖపట్నం : తూర్పునావికాదళ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ కరంబీర్ సింఘ్‌ను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఏయూ జ్ఞాపికను బహూకరించి సత్కరించారు. భారత నావికా దళ ఉద్యోగులకు అవసరమైన ఉన్నత విద్యను అందించడానికి వర్సిటీ సిద్దంగా ఉందని వీసీ తెలిపారు. తూర్పునావికాదళ చీఫ్ వైస్ అడ్మిరల్ కరంబీర్ సింఘ్ మాట్లాడుతూ ఏయూ-నేవీ సంయుక్త ఎంఓయూలు చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. నావికాదళ ఉద్యో గులకు పూర్తిస్థాయిలో విద్యను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కమాండింగ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె.ఎస్ నూర్, ఏయూ అకడమిక్ డీన్ కె.నిరంజన్, ఏయూ రక్షణ రంగాల సంయుక్త విద్యా కార్యక్రమాల సయ న్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్, ఏయూ సెనేట్ సభ్యులు కుమార్ రాజ తదితరులు పాల్గొన్నారు.

# పాపా హోమ్‌లో ఘనంగా నెహ్రూ జయంతి



నృత్యాంశాలను ప్రదర్శిస్తున్న పాపా హోం బాలికలు

విశాఖపట్నం : పోలీస్ రిజర్వ్ బారెక్స్ క్వార్టర్స్‌లో గల పబ్లిక్ & పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపా హోమ్ ప్రాంగ ణంలో కమిటీ వారి ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహమ్మద్ షంషుద్దీన్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతిని వెలిగించి ఘన నివాళులర్పించారు. అనం తరం మహమ్మద్ షంషుద్దీన్ మాట్లాడుతూ పండిట్ జవహార్‌లాల్ నెహ్రూగా పేరుగాంచిన నెహ్రూకి చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని తెలిపారు. భారతదేశ అభివృద్ధికి నెహ్రూ ఎనలేని సేవలందించారని అందరికీ తెలియజేశారు. సంస్థ అధ్యక్షులు పి.సత్య నారా యణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్ప కుండా బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తు న్నామని తెలియజేస్తూ బాలల దినోత్సవం నాడే 1999లో పాపా హోంను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వివిధ సాంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన పాపా హోం బాలురకు, బాలికలకు అతిథుల చేతులమీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది. పాపా హోం బాలికలు, బాలురు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అందరినీ అలరిం చాయి.

కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పి.వెంక టేశ్వరరావు, ఉపాధ్యక్షులు డి.సూర్య ప్రకాశ్ రావు, వి.రాజ్యలక్ష్మి, పాపా హోం మీడియా ఇన్ చార్జి ఎం.వి.రాజశేఖర్, జీవిత కాల సభ్యులు పాపా హోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోటు ప్రమాద ఘటనలో ప్రాథమిక విచారణ పూర్తి

- ఏజీఎం సహా ఏడుగురు టూరిజం అధికారులు, సిబ్బందిపై వేటు
- అనుమతి లేని బోటు నడిపినందుకు విధుల నుంచి తొలగింపు
- ఇది టూరిజం శాఖ చర్య... క్రిమినల్ కేసులు కొనసాగుతాయి...
- టూరిజం మంత్రి భూమా అఖిల ప్రియ వెల్లడి



అమరావతి: పవిత్ర సంగమం వద్ద పడవ ప్రమాద ఘటనకు బాధ్యులైన ఏడుగురిని విధుల నుంచి తక్షణం తొలగిస్తున్నట్లు ఏపీ టూరిజం మంత్రి భూమా అఖిల ప్రియ వెల్లడిం చారు. అనుమతి లేకుండా బోటును నడిపి నందుకు, ప్రయాణికుల మృతికి కారణ మైనందుకు ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

వెలగపూడిలోని సచివాలయంలో బుధవారం సాయంత్రం మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీ టూరిజం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జి.రామకృష్ణను విధుల నుంచి తక్షణం తొలగించామన్నారు. ఆయనతోపాటు రెగ్యూలర్ ఎంప్లాయి అయిన డిప్యూటీ మేనేజర్ బి.వి.ఎల్ గంగరాజు, కాంట్రాక్ట్ స్విమ్మర్ పి.వీరారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ కొల్లి శ్రీధర్ లను తొలగించామని తెలిపారు. అలాగే బోట్ డ్రయివర్లు నర్సింహారావు, కె. చంచం రాజు, ఎ.శ్రీనివాసరావు లను కూడా విధుల నుంచి తప్పించా మన్నారు. ఇది పర్యాటక శాఖ పరంగా తీసుకున్న చర్య అని, వీరిపై క్రిమినల్ చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

జరిగింది దురెటన...ఇలాంటివి పునరావ ృత్తం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నవ్యాంధ్ర ప్రదేశ్ లో పర్యాటక అభివ ృద్ధి తగ్గకుండా తమ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని అఖిల ప్రియ వివరించారు. ఈ సమావేశంలో టూరిజం కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఛైర్మన్ జయరామిరెడ్డి, ఎం.డి. హిమాన్షు శుక్లా కూడా పాల్గొన్నారు.

# 25 వరకు నవోదయ పరీక్షకు దరఖాస్తులు

మాకవరపాలెం : నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్షకు ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఇన్‌చార్జి ఎంఇఒ సాయిశైలజ తెలిపారు. స్థానిక ఎమ్మార్పీ భవనంలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవోదయ పాఠశాల నుంచి వచ్చిన కె.శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ 5వ తరగతి పూర్తి చేసి 6వ తరగతిలోకి వెళ్లే విద్యార్థులతో దరఖాస్తు చేయిం చాలన్నారు.


ప్రవేశ పరీక్ష 2018 ఫిబ్రవరి 10న జరుగుతుందన్నారు. దరఖాస్తుతో 3, 4, 5 చదివినట్లు ఆయా పాఠశాలల హెచ్‌ఎంతో దృవీకరణ పత్రం, అభ్యర్ధి ఫొటో, ఆధార్ నెంబరు, అభ్యర్థి తండ్రి సంతకం, ఫోన్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో కొమ్మాదిలో ఉన్న నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్‌కు దరఖాస్తులను 25వ తేదీ లోపు అందజేయవచ్చునన్నారు. ఇతర వివరాలకు 94400115828 నంబరును సంప్రదించాలన్నారు.

# నేడు శ్రీ నార్త్ షిర్డీ ఆలయంలో

## సత్సంగ సభ వేడుకలు

విశాఖపట్నం: ఆరిలోవలో వెలసిన శ్రీశ్రీశ్రీ నార్త్ షీర్డీ సాయినాధ్ టెంపుల్‌లో ఈ రోజు సాయంత్రం 6 గం.లకు శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి మహారాజ్(వేదానంద బాబాజీ) స్వామి వారిచే సత్సంగ సభ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కావునా భక్తులందరూ ఈ యొక్క మహోత్తరమైన సభకు అందరూ హాజరు కావాలని, ఆ సాయినాధుని కృపకు పాత్రుల కాగలరని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.

# 39వ వార్డులో ఇంటింటా వైకాపా సదస్సు



మాధవధార : ఇంటింటా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో భాగంగా మేధావుల సదస్సు రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం 39వ వార్డు మాధవధారలో గల మౌళి క్యాజిల్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్తలు సనపల చంద్రమౌళి, సత్తిరామకృష్ణరెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అదేశాల మేరకు అన్ని నియోజక వర్గాల్లో రచ్చబండ కార్యక్రమాల్ని నిర్వహించి పించన్లు, రేషన్ కార్డులు, సకాలంలో తెలుగుదేశం పార్టీ మంజూరు చేయ్యలేదని అన్నారు. దీంతో పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పాలవున్నారని అన్నారు. మాజి ముఖ్య మంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయంలో సంక్షేమ పథకాలు అంది వ్వడంలో ఎంతో కృషి చేసారని అన్నారు. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజల యొక్క సమస్యలను తీర్చేందుకు అవకాశం వుంటుందని వైఎస్. జగ న్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపేట్టా రని అన్నారు.. ప్రజా సంకల్ప యాత్ర ద్వారా పేద ప్రజల సమస్యలను తెలుసుకొని రాబోయే ఎన్నికల్లో మేన్ ఫెస్టో తయారు చేసి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా వివిద మేధా వులు వారి అభిప్రాయాలను ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కెవి.బాబా, 35వ వార్డు అధ్యక్షులు కట్టూమూరి సత్తిష్, 41వ వార్డు అధ్యక్షులు చల్లా ఈశ్వరరావు, వి.వెంకటరావు, ఎస్.శంకర్‌రావు, పైడి ప్రతాప్, విశ్రాంత ఉపాధ్యాయులు పి.కృష్ణరావు, విశ్రాంత చిన్నం నాయుడు, ఎస్.చిన్నవెంకటరావు, రెయ్యి వెంకటరమణ, కె.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# కన్వెన్షన్ సెంటర్‌ను ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దాలి

## కళాత్మక రూపాలకు ప్రాణం పోయాలి




కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వర రావు

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్మి స్తున్న కన్వెన్షన్ సెంటర్‌ను ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ చిత్రకళా విభాగంలో నిర్వహిస్తున్న 'స్కల్ప్చర్ క్యాంప్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రత్యేకంగా నిలచే విధంగా అంతర్గతంగా పలు కళారూపాలను ఏర్పాటు చేస్తామన్నారు. వీటిని ఏయూ విద్యార్థులు, పూర్వవిద్యార్థులు తయారు చేయాలని సూచించారు. వర్సిటీ చరిత్ర, ప్రతిష్ట, రాష్ట్ర, దేశ చరిత్ర, సంసృతి ప్రతిబింబించే విధంగా కళారూపాలను తయారు చేయాలన్నారు. ఈ శిబిరంలో పాల్గొనే వారు కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించాలని సూచించారు. సువిశాలమైన ప్రాంగణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో దీనిని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. వర్సిటీ కళాకారులు తీర్చిదిద్దిన కళారూపాలను కన్వెన్షన్ కేంద్రంలో ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రస్ఫుటం చేయాలన్నారు. పర్యాటన కేంద్రాలకు చేరువలో నెలకొల్పుతున్న ఈ కన్వెన్షన్ కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకమన్నారు. సృజనాత్మకంగా ఆలోచిస్తూ పనిచేయాలన్నారు. సామాజిక ప్రాధాన్యత కలిగిన అంశాలకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి మాట్లాడుతూ భగవత్ సాక్షాత్కారం చేయించగలిగేవారు కళాకారు లన్నారు. వర్సిటీలో ఇటువంటి కళాశిబిరాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సింహాచలం, రవిశంకర్ పట్నాయక్, రమేష్, శిష్టా శ్రీనివాస్, వీసీ సతీమని విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు. శిల్పకళా శిబిరంలో పాల్గొంటున్న కళాకారులను పరిచయం చేసి అభినందించారు.

# విజయభాను సంపాదకీయం

## సఖ్యతతోనే మైత్రి కొనసాగింపు

భౌగోళికంగా సమీపంగా ఉన్న చైనాతో వీలైనంత మేర సఖ్యంగా ఉండాలనే భావన ఆస్ట్రేలియా, జపాన్ దేశాలకు కూడా ఉన్నది. అయినప్పటికీ అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల ప్రయోజనాలు, విధానాలలో చాలా వరకు సారూప్యం ఉన్నది. భారత్ ఏ ఒక్క దేశానికో అనుకూలమని లేదా వ్యతిరేకమని కాదు. మన ప్రయోజనాల కోసం మనకు అనువైన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది. భవిష్యత్తులో కూడా భారత్ ఇదే రీతిలో స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించాలె. ఏదో ఒక అగ్రరాజ్యం వెంట ఉంటే నిలబడలేమనే బలహీన మనస్తత్వాన్ని సంతరించుకోకూడదు. భారత్‌తోపాటు, ఆగ్నేయాసియా దేశాల కూటమి శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఫిలిప్పీన్స్ అంతర్జాతీయ చర్చకు వేదికైంది. ఈ సందర్భంగా భారత్, జపాన్, ఆస్ట్రేలియాతో కలిసి నాలుగు దేశాల (చైనా వ్యతిరేక) కూటమిని ఏర్పాటు చేయాలన్న అమెరికా యత్నం ఆశించి న మేర సఫలం కాలేదు. ఇందుకు భారత్ అనుసరించిన పరిణత వైఖరే ప్రధాన కారణం కావ డం. నిజానికి ఇటీవల భారత్ అనుసరిస్తున్న అమెరికా అనుకూల విదేశాంగ విధాన పర్యవసానం ఎట్లా ఉంటుందో అనే ఆందోళన చాలామంది విశ్లేషకులలోనే కాదు, దేశవ్యాప్తంగా విద్యావంతులలో కూడా నెలకొన్నది. ఈ నేపథ్యంలో మనీలాలో భారత్ ప్రదర్శించిన సంయమనం ప్రశంసనీయమైనది. ఈ వైఖరి వల్ల స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి చాటి చెబుతున్న విలువలకు అనుగుణంగా భారత్ నిలబడగలదనే భరోసా లభిస్తున్నది. అమెరికా ఆశిస్తున్నట్టు భారత్ పూర్తిగా చైనా వ్యతిరేక వైఖరిని ప్రదర్శించకుండా ఆచితూచి వ్యవహరించింది. హిందూ మహా సముద్రం నుంచి పసిఫిక్ జలాల వరకు తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి భారత్‌ను ఊతకర్రలా వాడుకోవాలని అమెరికా భావిస్తున్నది. ప్రత్యేకించి హిందు మహా సముద్రంలో భారత్ కాపలాదారుగా ఉండాలని భావిస్తున్నది. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఆధిపత్యానికి వ్యతిరేకంగా చిన్న దేశాలను ఉసిగొలుపుతున్న అమెరికా, ఆ గొడవలోకి భారత్‌ను దింపాలని నిర్ణయించింది. భారత్ ఇటీవలి కాలంలో అమెరికాకు అనుకూలంగా మారడం, చైనాతో డోక్లాం గొడవ జరుగడం వల్ల నాలుగు దేశాలతో కొత్త కూటమి ఏర్పాటు అనివార్యమనే అభిప్రాయం ఏర్పడ్డది. అయితే ఈ అనివార్యతను గుర్తిస్తూనే భారత్ జాగ్రత్తగా వ్యవహరించింది ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో భారత్‌కు సోవియెట్ యూనియన్ తోడుగా నిలిచిన తీరు పాతతరం వారు ఇప్పటికీ మరిచిపోలేరు. ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు అండగా నిలువడం, ఉప ఖండంలో నాటో కుట్రలను తిప్పికొట్టడం, దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎదుగడానికి తోడ్పడటం, రక్షణ రంగంలో సహాయపడటం ద్వారా నాటి సోవియెట్ యూనియన్ ఇక్కడ ప్రజ ల అభిమానాన్ని పొందింది. అయితే ప్రజాస్వామ్య దేశం గా అమెరికా సమాజం పట్ల, ఉదారవాద సం స్కృతి పట్ల కూడా అభిమానానికి కొదువలేదు. ఇటీవలి కాలంలో రెండు సమాజాల మధ్య సంబంధాలు మరింతగా అల్లుకుపోయాయి. చైనా బలమైన ఆర్థిక, సైనిక శక్తిగా పారుగునే ఉండటం, రష్యా పూర్వం మాదిరిగా బలంగా లేకపోవడం వల్ల అమెరికాతో మైత్రి తప్పదనేది కూడా తెలిసిందే. అయినప్పటికీ మూడవ ప్రపంచదేశాల పట్ల అమెరికా అనుసరించే విధానాలు అనుమానాలకు తావిస్తున్నాయి. అమెరికా తన ప్రయోజనాల కోసం భారత్‌ను పావుగా వాడుకుంటుందనేది తెలిసిందే. ఈ క్రమంలో భారత్ జాగ్రత్తగా ఉండాలనే అభిప్రా యం బలంగా ఏర్పడ్డది. ఒకప్పుడు భారత్ రష్యావైపు మొగ్గ చూపినప్పటికీ, అలీన విధానం వదులుకోలేదు. సోవియెట్ నాయకత్వంలోని వార్సా కూటమిలో చేరకుండా స్వతంత్రతను కాపాడుకున్నది. ఇప్పుడు కూడా అమెరికాతో సాన్నిహిత్యాన్ని కాపాడుకుంటూనే, ఆ దేశం ఆడమన్నట్టల్లా ఆడకూడదనే అభిప్రాయం ప్రజల్లో ఉన్నది. ఇటీవల మనీలాలో నాలుగు దేశాల సమావేశంలో భారత్ ఇదేవిధంగా వ్యవహరించడమే విశేషం. అమెరికా చైనాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తూనే, ఆ దేశాన్ని కట్టడి చేయడానికి భారత్‌ను ఉపయోగించుకోవాలని భావిస్తున్నది. అందువల్ల భారత్ కూడా ఇదేరీతిలో చైనాను కట్టడి చేయడానికి నాలుగు దేశాల కూటమిని వాడుకోవాలని భావిస్తున్నది. అంతే తప్ప నాలుగు దేశాల కూటమిలో చేరడం ద్వారా చైనాతో అనవసర వైరం పెట్టుకోకూడదని భావిస్తున్నది. అట్లాగని చైనాకు భయపడి అమెరికాకు దూరంగా ఉండటం లేదు. మనీలాలో ఆగ్నేయాసియా దేశాల కూటమి సమావేశానికి హాజరైన భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ నాయకులు విడిగా సమావేశమై నాలుగు దేశాల కూటమి ఏర్పాటుపై ఉమ్మడి ప్రకటన జారీ చేయవలసింది. కానీ భారత్ నిరాసక్తత వల్ల నాయకుల సమావేశం జరుగలేదు.

## ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు

పాయకరావుపేట :- 50వ జాతీయ గ్రంధాలయ అర్ధ శతాబ్ధి స్వర్ణోత్స వాలు పాయకరావుపేటలో ఘనం గా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక మంగవరం రోడ్డులోగల దాసరి గున్నయ్యశెట్టి పార్కులోని గ్రంధాలయంలో మంగళవారం సర్పంచ్ ధనిశెట్టి నాగమణి జెండా ఆవిష్కరించి గ్రంధాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి,వ్యక్తిత్వ వికాసానికి గ్రంధాలయాలు తోడ్పడ తాయన్నారు.స్థానిక పాఠశాల విధ్యార్ధులు దేశభక్తి గీతాలను ఆలపించి అందరనీ ఆకట్టుకున్నారు. అలాగే గ్రంధాలయాల విశిష్టతపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. బుధవారంనాడు యలమంచిలి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నీలాపు మహేష్ రెడ్డి చేతుల మీదుగా పుస్తక ప్రదర్శన ప్రారంభించారు.ఇందులో వివిధ విభాగాలకు విధ్య,వైజ్ఞానిక,చరిత్ర , బాలల కధలతోపాటు పోటీ పరీక్షలకు హాజరయ్యే విధ్యార్ధులకు సంబంధించిన అనేక పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. దీనికి పాఠకు లనుండి విశేష స్పందన లభించింది. పుస్తక ప్రియులకు కావలసిన అనేక గ్రంధాలను అందుబాటులో వుంచినట్లు ఇన్ చార్జ్ గ్రంధాలయ అధికారి వామాల లక్మణరావు (శ్రీను) తెలిపారు.ఈ నెల 16న సమయమంతుల రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలనందు చదరంగం పోటీలు నిర్వహిస్తున్నామని,17న జూనియర్ కళాశాల విధ్యార్ధులకు వాలీబాల్ పోటీలు,అనంతరం చరిత్రపై విధ్యార్ధులతో ప్రాజెక్ట్ వర్క్ నిర్వహిస్తామన్నారు.అలాగే 18న క్విజ్ పోటీలు,19న ఇందిరాగాంధీ జయంతి,మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గులు పోటీలు,అదే రోజు సాయంత్రం కవి సమ్మేళనం ఏర్పాటు చేసామన్నారు.

ఈ నెం 20న పాటల పోటీలతోపాటు ముగింపు వే డుకలు శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తామని, ఈ వేడుకల విజయవంతానికి అందరూ సహకరించాలని శ్రీను విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరా వు,యాళ్ళ వరహాలబాబు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నవీన్ తోపాటు పలువురు విధ్యార్ధులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన న్యాయవాదులు... ఎందుకు?


పెదపూడి:ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వివిధ రంగలవారు ఆందోళన చేపడుతున్న సంగతి తెల్సిందే ఎక్కడో ఒకచోట ఆందోళన నిరసనలు కొనసాగుతునే ఉన్నాయి తాజాగా న్యాయవాదులు కూడా తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ రోడెక్కారు బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం ముందు వీరు ఆందోళన చేపట్టారు న్యాయవాదుల బెనిఫిట్స్, హెల్త్ కార్డు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని పలువురు న్యాయవాదులు మరియు బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ళ సుబ్బారావు తక్షణమే ప్రభుత్వం దీనిపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు

## ఫెర్రీ బోటు ప్రమాదం కేసులో నిందితుల అరెస్ట్



విజయవాడ: ఫెర్రీ బోటు ప్రమాద ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్ట్ చేశారు. నిందితులను మీడియా ఎదుట ప్రవేశ పెట్టారు. కొండలరావు, బోటు డ్రైవర్ గేదెల శ్రీను, శేషగిరిరావు, గేదెల శ్రీను భార్య లక్ష్మి, నీలం శేషగిరిరావు, కొండలరావుల పేరిట రివర్‌బోటింగ్ అడ్వంచర్స్ సంస్థను ఏర్పాటు చేసినట్లు నగర కమిషనర్ గౌతంసవాంగ్ తెలిపారు. ప్రమాదానికి గురైన పడవలో టూరిజం అధికారుల పెట్టుబడులున్నట్లు చెప్పారు. పున్నమిఘాట్-వెంకటాయపాలెం వరకు మాత్రమే అనుమతి ఉందని, అనుమతి లేకుండా పవిత్రసంగమం వరకు బోట్లను నడిపారని చెప్పారు. బోటు సామర్ధ్యం 25 మంది కాగా 44 మందిని ఎక్కించారని సీపీ వెల్లడించారు.

## దేశంలో స్మార్ట్ సిటీ మూవ్‌మెంట్‌ను విశాఖ ముందుండి నడిపిస్తుంది



విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ పరిశ్రమలు, స్టీల్‌ప్లాంట్, పోర్ట్, రిఫైనరీ, సహాయ ఓడరేవులను కలిగిన విశాఖపట్నం ముందుండి స్మార్ట్ సిటీ మూవ్‌మెంట్‌కు దేశంలో చేపట్టనుందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

కేవలం స్మార్ట్ సిటీలే కాదు, స్మార్ట్ గ్రామాలు, స్మార్ట్ పట్టణాలు నిర్మించడమే నా లక్ష్యమని ఆయన అన్నారు. విశాఖలో జరిగిన 39వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్ కాన్ఫరెన్స్ స్మార్ట్ సిటీస్, స్మార్ట్ కమ్యూనికేషన్ కార్యక్రమంలో ఆయన ఈ విధంగా అన్నారు. కార్యక్రమంలో మానవ వనరుల మంత్రి గంటా శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రశేఖర రెడ్డి, ఐ & పిఆర్ కమిషనర్ ఎస్. వెంకటేశ్వర్, పిఆర్ఎస్ఐ నేషనల్ ప్రెసిడెంట్ అజిత్ పఠక్, పిఆర్ఎస్ఐ వైస్ ప్రెసిడెంట్ శర్మ, పిఆర్ఎస్ఐ సెక్రటరీ (విశాఖపట్నం చాప్టర్) పిఎల్‌కె. మూర్తి మరియు నేషనల్ కౌన్సిల్ మెంబర్ బి. విజయప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### 'ముసలం'

కాదు - కాదోయ్  
ఇది ముసలం అంటే ముసలం కాదోయ్  
చీ॥ ముసురులాంటిది అసలే కాదోయ్  
వెన్నముద్దలు కురిపించే  
వెన్నెల వర్షమోయ్!  
ఈ ముసలం అంటే;  
ముసలితనం కాదోయ్  
మరో నవయుగ ప్రపంచంగా తీర్చిదిద్దెవోయ్  
ఈ ముసలం అంటే;  
వీచుడు గాలులు లాంటిది కాదోయ్  
పిల్ల వాయువులు వీచె ప్రాణదాతవోయ్  
ఈ ముసలం అంటే;  
ఊర్లలను వల్లకాడగ చేసే కలరా లాంటిది కాదో!  
వల్ల కాడలను భూతల స్వర్గముగ చేసేదోయ్ ॥కాదు॥  
ఈ ముసలం యాక్ట్ పాస్ చేసిందంటే;  
ధిక్కారం చేసే దమ్ము ఎవరికున్నదోయ్!  
రహదారులు నిర్మాణం తలపెట్టిందంటే;  
రహదారులు కిరువైపుల చిన్నా... పెద్దా!  
ఇల్లు, షాపులు నేలమట్టం చెయ్యిడమే దీని పనివోయ్  
ముష్ఠి యుద్ధం జర్పె వార్కి  
బెల్లం మోపు తిన్పించె చెఱుకుగానుగోయ్! ॥కాదు॥  
ఈ ముసలం అంటే;  
పిడుగులు - మెరుపులు కురిపించె  
మేఘం కాదోయ్!  
సర్వ సుఃఖాభివృద్ధికై;  
అమృతం వంటి పథకాలు పంచె జగన్మోహినోయ్!  
అందుకే టాక్స్‌లు - జియస్‌టిలు బిగుస్తున్నదోయ్  
విచారమే ముసలితనం - పెదోళ్లకు  
తనువె-యవ్వనం - గొప్పోల్లకి  
ఇరువుర్ని సమ ఉజ్జీ చేసే తలంపే  
ఈ ముసలం ఉద్దేశ్యమోయ్!  
ఈ ముసలం అంటే;  
ముండ మూతిక ముగ్గుర్ని చంపేది కాదోయ్!  
వెలుగు - జిలుగులు ప్రసరించె విద్యుత్ వంటిదోయ్ ॥కాదు॥

...కవితా రచన  
యల్.సిద్ధూ  
సెల్ నెం: 7702977293


## బాధితునికి సి.యం. సహాయనిధి నుంచి ఆర్ధికసహాయం



గాజువాక: అనారోగ్యంతో బాధపడుతున్న తెదేపా కార్యకర్తకు సి.యం. సహయ నిధి నుంచి రూ.5లక్షల 20వేల ఆర్ధికసహాయాన్ని బుధవారం అందజేసారు. జీవీయంసీ 60 వార్డు డ్రైవర్సుకాలనీ లో నివాసం ఉంటున్న తెదేపా కార్యకర్త పి.వి.బాలరాజు గత మూడు సం. నుంచి ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయితే ఈ విషయాన్ని తెదేపా విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్శి దొడ్డిరమణ ఆద్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్ళగా ఆయన అసెంబ్లీలో సి.యం. చంద్రబాబు నాయుడుకి ఈ విషయాన్ని వివరించడంతో సుమారు. రూ.5లక్షల 20వేలు చెక్కును సి.యం. నిధినుంచి మంజూరు చేసినట్లు దొడ్డిరమణ తెలిపారు. స్వయంగా తీసుకొని వెళ్ళి అసెంబ్లీకి తీసుకెళ్ళి సి.యం. సహాయనిధినుంచి రూ. 5లక్షల 20వేలు మంజూరు కావడానికి సహకరించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మేలు మరువలేనిదని అన్నారు. చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి గంట వ్యవది లో మంజూరు చేయించడం, దీని వెనుక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు చేసిన కృషి బాధిత కుటుంబం ఎన్నటికీ మరువలేదని అన్నారు. పేదల పెన్నిది తెదేపా ప్రభుత్వమని అందుకే తెదేపా కు అంత ఆదరణనని అన్నారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి నాగేశ్వరరావు, వసంతరాజు, బలిరెడ్డి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సంకీర్తన

## కార్తీక మాసములో శ్రీకృష్ణభగవానుని ఆరాధన



వైదిక చంద్రమాసంలో కార్తీక మాసము అత్యంత పవిత్ర మైనది. సాధారణంగా ఆంగ్ల కాలమాన ప్రకారం అక్టోబర్ లేదా నవంబర్ మాసాలలో కార్తీక మాసం వస్తుంది.

శ్రీకృష్ణుడు ఈ విధంగా చెప్పెను 'అన్ని మొక్కలలో పవిత్ర తులసి మొక్క అంటే నాకు చాలా ప్రియమైనది. అన్ని నెలల్లో కార్తీకమాసము ప్రియమైనది. తీర్థ స్థలాల్లో ద్వారకా మిక్కిలి ప్రియమైనది. మరియు అన్ని రోజులలో ఏకాదశి మిక్కిలి ప్రియమైనది'. (పద్మ పురాణము, ఉత్తరకాండ 112.3)

ఏవిధంగా అన్ని యుగాలలో సత్యయుగము ఉన్నతమైనదో, శాస్త్రాలన్నింట వేదాలు ఉత్తమమైనవో, నదులన్నింట గంగానది ఉత్తమమైనదో, అదేవిధంగా మాసాలన్నింటిలో కార్తీకమాసము ఉత్తమమైనది మరియు శ్రీ కృష్ణునికి ప్రీతికరమైనది.(స్కంద పురాణము)

అన్ని పుణ్య నదులలో స్నానం చేయుట మరియు సంపదను దానము చేయుట వల్ల వచ్చే ఫలము కంటే కార్తీక వ్రతము చేయుటవల్ల కలిగే ఫలితము కోటి రెట్లు ఎక్కువ.

కార్తీకమాసానికి మరో పేరు దామోదరమాసం. దామోదర అనునది శ్రీకృష్ణుని మరొక నాము. దామ అంటే తాడు. మరియు ఉదర అంటే పొట్ట. 5000 సంవత్సరాల క్రితం అల్లరి చేస్తూ, వెన్నను దొంగలించి కోతులకు పంచిపెడుతున్న బాలకృష్ణుడిని శిక్షించతలచి యశోదమాత అతనిని ఒక చెక్కరోలుకి కట్టివేస్తుంది. ఈ కట్టి వేసే లీలకు గొప్ప ప్రాధాన్యత ఉంది. దేవాది దేవుడైన శ్రీ కృష్ణుడిని సాధువులు మరియు సమస్త దేవతలు గొప్ప భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. గొప్ప యోగులు, సాధువులు కొన్ని వేల సంవత్సరాల కఠినమైన తపస్సు చేసినప్పటికి ఆయన దర్శనభాగ్యం కలగదు. కాని అదే భగవంతుడు యశోదమాత ప్రేమకు లొంగిపోయి తనకు తానుగా తాడుతో కట్టి పడవేయటానికి అంగీకరిస్తాడు. ఈ విధంగా తనను ఆకట్టుకోవాలంటే కేవలం భక్తితో తప్ప జ్ఞానం మరియు తపస్యల వలన కుదరదని శ్రీకృష్ణుడు నిరూపించెను. ఈ (వృత్తాంతము) లీల కార్తీక మాసములో జరిగినది. దీనిని పురస్కరించుకొని శ్రీ కృష్ణుని భక్తులు దామోదర లేక కార్తీక వ్రతాన్ని ఆచరించి శుద్ధమైన కృష్ణ ప్రేమను కోరుకుంటారు.

**ఈ వ్రతము నియమాలు:**

ప్రతిరోజు శ్రీకృష్ణుని ఆలయాన్ని సందర్శించాలి

ప్రతిరోజు శ్రీకృష్ణునికి నెయ్యి దీపం అర్పించాలి

శ్రీకృష్ణ ద్వైపాయన వ్యాసమహర్షి రచించిన పద్మ పురాణములోని దామోదర అష్టకాన్ని ప్రతిరోజు పాడాలి.

దానం చేయుట

తులసి దేవికి పూజ చేయుట మొదలైనవి.

నెయ్యి దీపంతో శ్రీకృష్ణుని ఆరాధించుట కార్తీకమాసంలో అత్యంత ముఖ్యమైనది. శాస్త్రాలలో ఈ విధంగా చెప్పబడింది 'అన్ని బహుమానాలలో, కృష్ణునికి నెయ్యిదీప బహుమానం కార్తీకమాసంలో ఉత్తమమైనది. దీనికి సమానమైన బహుమానం మరొకటి లేదు'. 'వరైతే శ్రీహరి ఆలయంలో కార్తీకమాసంలో కొద్దిసేపైన దీపారాధన చేస్తారో అతను అనేక కల్పముల (ఒక కల్పము అనగా 1000 యుగాలు) పాప ఫలితము నుంచి విముక్తి పొందుతాడు', కార్తీక వ్రతాన్ని గురించి అన్ని పురాణాలో విశిష్టంగా చెప్పబడింది. ఈ వైభవాన్ని గుర్తించి భక్తులందరూ భగవంతుని సంతృప్తి కొరకు మరియు శాశ్వత శ్రేయస్సు ఆశిస్తూ కార్తీక వ్రతాన్ని ఘనంగా ఆచరిస్తారు. ఇదే నెలలో గోవర్ధన పూజ, రాసలీల, దీపావళి మొదలగు అనేక ప్రాశస్త్యమైన శ్రీకృష్ణ లీలలు



జరిగినవి.ఈ సంవత్సరం దామోదర కార్తీకమాసము అక్టోబర్ 27నుండి ప్రారంభమై నవంబరు 25న ముగుస్తుంది. హరికృష్ణ మూవ్‌మెంట్ ఎంవీపీ కాలనీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తూ భక్తులందరికి కార్తీక వ్రతాన్ని అవలంబించే అవకాశాన్నిస్తోంది. ప్రతిరోజు సాయంత్రం నెయ్యి దీపారాధన మరియు ఆత్మకు హత్తుకునే రీతిలో సంగీత వాయిద్యాలతో శ్రీ దామోదరష్టకము భజన కార్యక్రమం ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని భగవంతుని భక్తి పారవశ్యములో ఆనందించగలరని ఆశిస్తున్నాము.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## జాతీయ బాక్సింగ్‌లో కాంస్య పతకం సాధించిన బగ్గు మౌనిక
### ఇండియా క్యాంపునకు ఎంపిక



కాంస్య పతకం సాధించిన బగ్గు మౌనిక

నర్సీపట్నం : హర్యానాలోని రోహతక్ స్పోర్ట్స్ అధారిటి ఆఫ్ ఇండియా స్టేడియంలో జరిగిన 1వ జాతీయ జూనియర్ మహిళా బాక్సింగ్ చాంఎయన్ షిప్ పోటీల్లో విశాఖజిల్లా నర్సీ పట్నం నింజాస్ అకాడమీకి చెందిన బాక్సర్ మౌనిక కాంస్య పతకం సాధించారు. అండర్ 17 33 కేజీల విభాగంలో కాంస్య పతకం(3ఆర్‌డి ప్లేస్) సాధించింది. హర్యానాలోని రోహతక్‌లో జరిగిన నేషనల్ మహిళా బాక్సింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున టీమ్‌లో పాల్గన్నారు. ఈ పోటీలు ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు జరిగాయి. ఇది బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించింది. ఇందులో మెడల్స్ సాధించినందుకు బగ్గు మౌనిక నేషనల్ క్యాంపుకు కూడా ఎంపికైనట్లు అకాడమీ వ్యవస్థపకులు కె.అబ్బుతెలిపారు. నేషనల్ క్యాంపు ఈ నెల 15 నుండి నెల రోజుల పాటు రోహతక్ స్పోర్ట్స్ అధారిటి ఆఫ్ ఇండియాలో జరుగుతుందని మరలా ప్రతిభ కనబర్చినట్లు అయితే అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు ఇండియా తరపున ఇతర దేశాలతో పాల్గంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ టీమ్ 10 మంది బాక్సర్లు ఈ పోటీల్లో పాల్గన్నారన్నారు. మౌనిక తల్లిదండ్రులతో పాటు ఆమెకు ప్రత్యేకంగా కోచింగ్ ఇచ్చిన ఇంటర్‌నేషన్ కోచ్ అబ్బు, అకాడమీ గౌరవ అధ్యక్షులు సిహెచ్.సన్యాసిపాత్రుడు, చైర్మన్ వెలగా నారాయణరావు, కార్యదర్శి దేవాడ బంగారు నాయుడు, మహిళా డైరెక్టర్లు టి.రత్నకుమారి, బేబి రాణి, మల్లిక ప్రసంగించారు.

## చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ


చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి, సర్పంచ్

రావికమతం : కొత్తకోటలో బుధవారం ఎంపిపి దంగేటి రామకృష్ణ, కొత్తకోట సర్పంచ్ కోటా నీలవేణి చంద్రన్న బీమా బాండ్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేద ప్రజల కోసం పింఛన్లు, చంద్రన్న బీమా, రైతు, డ్వాక్రా రుణమాఫీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు వంటివి అమలు చేయడం గొప్ప విషయమన్నారు. సర్పంచ్ కోలా నీలవేణి మాట్లాడుతూ కొత్తకోట పరిధిలో 8 మంది విలు 5,900 బాండ్లు మంజూరు అయ్యాయన్నారు. చంద్రన్న బీమాలో చేరిన వారు 50 సంవత్సరాల లోపు ఉన్నవారు సాధారణ మరణం చెందితే రూ.2లక్షలు, 50 ఏళ్లు దాటిన వారికి రూ.30వేలు అందజేస్తారన్నారు. ప్రమాదబీమా రూ.5లక్షలు ఆర్థికంగా పొందువచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటా గోవిందరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో వైయస్‌ఆర్ కుటుంబం

రావులపాలెం: వైయస్‌ఆర్ కుటుంబం కార్యక్రమం మండలంపరిధిలోని గోపాలపురంలో బుధవారం వైసిపి శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే చిర్లజగ్గిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఇంటింటికి వెళ్లి పార్టీద్వారా నిర్ణయం తీసుకున్న నవరత్నాల గురించి వివరించి ,ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా ప్రతి పక్షంలో ఉన్నప్పటికి దగాపడుతున్న ప్రజానీకానికి వెన్నంటి ఉంటూ ప్రజాసమస్యలను ప్రత్యక్షంగా ఎప్పిటికపుడు తెలుసుకుని ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకే వైయస్ జగన్ మోహనరెడ్డి తన తండ్రి మాదిరిగా ప్రజలమధ్యనే ఉంటూ ప్రజాసంకల్ప పాదయాత్రచేయడంద్వారా వైసిపి ఎప్పుడూ ప్రజలపక్షాన పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి అడుగడుగునా మహిళలు హారితిపట్టి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట చెల్లయ్య, వైస్ ఎంపిపి దండు సుబ్రహ్మణ్యవర్మ, మండల వైయస్‌ఆర్ సిపి కన్వీనర్ దొమ్మేటి అర్జునరావు, చిర్ల రామచంద్రారెడ్డి, మీసాల గంగయ్య ఎంపిటిసి గుడిమెట్ల శారదాబాపిరెడ్డి, ఓదూరి సత్యవతి, కాగితపు నాగరత్నం, కర్రి నారాయణరెడి, వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహంపై అవగాహన ర్యాలీ

విశాఖపట్నం: ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని అగర్వాల్ ఐ ఆసుపత్రి రామ్‌నగర్ నుండి బీచ్ రోడ్డు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జివియంసి కమిషనర్ హరినారాయణన్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ప్రజలు మధుమేహ వ్యాధితో బాధపడుతున్నారని, శరీరంలో ఇన్సులిన్ తగినంత ఉత్పత్తి కాకపోవడం వలన ఈ వ్యాధికి గురవు తున్నారన్నారు. ఇది అంధత్వం, మూత్రపిండాల వైఫల్యత, గుండెపోటు రావడం వంటివి కారణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అగర్వాల్స్ నేత్ర వైద్యశాత ఎండీ డాక్టర్ జేమ్స్ సుబ్రత్‌కుమార్, టింపనీ సీనియర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు, వాకర్స్ క్లబ్ సభ్యులు ఎన్‌సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల చిత్రపటాలు ఊరేగింపు


శివపార్వతుల ఫొటో వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అంకంరెడ్డి పార్వతి దంపతులు

నాతవరం : నాతవరం సర్పంచ్ అంకంరెడ్డి పార్వతి, జమీలు ఆధ్వర్యంలో మంగళవారంరాత్రి గ్రామ పురవీధుల్లో శివపార్వతుల చిత్రపటాలను భారీ ఎత్తున ఊరేగించారు. రామాలయం వద్ద దీపాలు వెలిగించడం జరిగించి, అనంతరం శివపార్వతుల ఫొటోలతో మెయిన్ రోడ్డు మీదుగా భజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భజన బృందం గురువుతో పాటు గ్రామస్థులు అదిక సంఖ్యలో పాల్గని భక్తి సంద్రంలో మునిగారు. దీంతో గ్రామంలో అధ్యాత్మికత చోటుచేసుకుంది.

## బి.సి. కార్పోరేషన్ రుణాలు సక్రమంగా అందించాలి

రావులపాలెం: : ప్రభుత్వం ద్వారా బి.సి. నిరుద్యోగ పేద ప్రజలకు అందించే సహాయ సబ్సిడీ రుణాలు ప్రజలకు సక్రమంగా అందించడంలో అధికారులు, నాయకులు విఫలమవుతున్నారని అమలాపురం పార్లమెంటరీ బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు, జిల్లా యాదవ సంఘం సెక్రటరీ మన్నే నాగేశ్వరరావు దుయ్యబట్టారు. బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో మన్నే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం బి.సి.లకు ఎన్నో రకాలు రుణాలు మంజూరు చేస్తున్నప్పటికి, అవి ప్రజలకు తెలియజేడంలో అధికారులు విఫలం చెందడంవల్ల కోట్ల రూపాయల నిధులు కార్పోరేషన్‌లో మురిగిపోతున్నాయని అన్నారు. అదేవిధంగా బి.సి. కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరుచేస్తున్నా బ్యాంకులు సహకరించక ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. బి.సిలకు అందించే రుణాలు ప్రజలకు నేరుగా అందించే టట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, చిన్న చిన్న కుటీర పరిశ్రమలు, వ్యాపారాలు ప్రోత్సహించాలని అన్నారు. దీనిపై సంబంధిత అధికారులు, కలక్టర్, స్పందించి బి.సిలకు తగున్యాయంచేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు, ఇళ్ల సతీష్, మండల బి.సి. సంఘం అధ్యక్షులు గుబ్బల సుబ్రహ్మణ్యం, బిసి సంఘం అధ్యక్షలు గుబ్బల వీర్రాజు, కొత్తపేట మండలం మహిళా అధ్యక్షురాలు వి. విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు
### యలమంచిలి సిఐ విజయనాథ్

యలమంచిలి రూరల్ : యలమంచిలి సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సిఐ విజయనాథ్ అన్నారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 25,610 ఎంవి కేసులు నమోదు చేశామన్నారు. అలాగే 39 ప్రమాదాలు జరగ్గా, 41 మంది మృత్యువాతపడ్డారన్నారు. మరికొందరు గాయాల పాలయ్యారన్నారు. 406 వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. జాతీయ రహదారిపై యలమంచిలి నుంచి పులపర్తి వరకు ప్రమాదాల కూడళ్లు గుర్తించి అక్కడ రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయనతో పాటు ఎస్సై చక్రధరరావు ఉన్నారు.

## మరుగుదొడ్ల బిల్లులు చెల్లింపులు వేగవంతం

కొయ్యూరు : మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపులు వేగవంతం చేసినట్లు ఎంపిడిఒ ఇమ్మానుయేలు తెలిపారు. నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లకు జియోట్యాగింగ్ కాగానే బిల్లులు సిఫారసు చేస్తున్నామని చెప్పారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతాడ, రాజేంద్రపాలెం, చింతలపూడిలో 65 మరుగుదొడ్లకు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. త్వరలో రూ.5లక్షలు వారి ఖాతాల్లో పడతాయని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలకు లోబడి రెండు గోతులను తీసుకోవాలని సూచించారు. కొందరు ఎక్కువ లోతులో ఒకే గోతిని తీస్తున్నారన్నారు. దీని వల్ల ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు కలుషితమవుతాయని చెప్పారు. బాలారం, కంఠారం, ఆడాకులలో మరుగుదొడ్లకు స్థలాలు లేవని గుర్తించామన్నారు.

# అదుపు తప్పిన బాలికలు-చక్రం తిప్పిన ప్రధానోపాధ్యాయులు


వేములపూడి బాలికల హైస్కూల్

నర్సీపట్నం : వసతి గృహ సంక్షేమ అధికారి వద్దు అంటున్నా వినకుండా రాత్రి వేళ వేములపూడి బిసి బాలికల హాస్టల్ నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు పండుగ పేరుతో వెళ్లిపోయారు. విషయం గ్రహించిన వార్డెన్ వారిని ఇంటికి పంపించేందుకు సిద్ధమయ్యారు. తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు శాంతించారు. వేప చెట్టు వీధిలోని బాలికల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరుకూరి సత్యనారాయణ(కిట్టు) కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. పాఠశాలలో గత ఐదేళ్లుగా ఎటువంటి జీతం తీసుకోకుండా విధులు నిర్వహిస్తున్న రుత్తల సూర్యచంద్రని హాస్టల్‌లో పని ఇవ్వాల్సిందిగా కిట్టుమాస్టారు వార్డెన్ రజనిని కోరారు. రాత్రి వేళల్లో ట్యూషన్ చెప్పడం, పగలు బయోమెట్రిక్ వేయించడం వంటి బాధ్యతలు అప్పగించారు. రెండు నెలల నుంచి రాత్రి వేళల్లో హాస్టల్ వెళ్లడం లేదని సూర్యచంద్ర విలేకరులకు తెలిపాడు. ఇదిలా ఉండగా వేములపూడిలో జరిగిన పండుగ రోజు హైస్కూల్‌లో స్కావెంజరుగా పని చేస్తున్న లక్ష్మి బిసి హాస్టల్‌కి వెళ్లి ఇద్దరు విద్యార్థినులను పండుగకని తీసుకొని వెళ్లింది. మరుసటి రోజు ఉదయం మరలా వీరు హాస్టల్‌కు చేరుకున్నారు. ఈ విషయమై తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయుడు కిట్టు మాట్లాడి సముదాయించారు. వార్డెన్‌తో సూర్యచంద్రని దూరంగా ఉంచండి అని చెప్పారు. ఇక్కడ నుంచే కద అంతా మలుపు తిరిగింది. సూర్యచంద్రని దూరంగా ఉంచండి అని హెచ్ఎం చెప్పడంతో వార్డెన్‌కు ఏం చేయాలో పాలుపోలేదు. సూర్యచంద్ర ఎటువంటి జీతం ఆశించకుండా బాలికల హాస్టల్‌లో రెండు సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. అదే సమయంలో బాలికల హైస్కూల్‌లోనూ డబ్బులు తీసుకోకుండా పని చేస్తున్నాడు. పిల్లలతో కులపరంగా ఎటువంటి సంబంధం లేని లక్ష్మి ఎందుకు పండుగకు తీసుకెళ్లాల్సి వచ్చింది అని ఆలోచించి కిట్టు మాస్టారు విషయం గ్రహించి బయటకు పొక్కకుండా లక్ష్మిని స్కావెంజర్ విధులకు హాజరు కావద్దని ఆదేశించారు. రెండు రోజులుగా ఆమె విధులకు వెళ్లడం మానేశారు. కిట్టుమాస్టారే వార్డెన్‌కి పరిచయం చేశారు.

ఆయనే మరలా వార్డెన్‌కి చెప్పి సూర్యచంద్రతో జాగ్రత్త వహించండని చెప్పారు. బుధవారం ఈ విషయమై వివరణ కోరేందుకు వేములపూడి బాలికల హైస్కూల్‌కు వెళ్లగా ఆయన అందుబాటులో లేరు. ఇన్‌చార్జి ఉపాధ్యాయుని మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్‌ని అడగండి మాకేమిటి సంబంధం అంటూ దురుసుగా బదులిచ్చారు. ఉదంతం అంతా బాలికల అదుపు తప్పి రాత్రి వేళ వెళ్లడం, తీసుకువెళ్లిన మహిళ హైస్కూల్‌లో పని చేస్తున్నందున ఆమెని విధులు నుండి తొలగించడంలో ప్రధానోపాధ్యాయుడు కిట్టు తొందరపడటం వలన కథ సూర్యచంద్ర చుట్టు మలుపు తిరిగింది.

## లౌకికవాదం పై విద్యార్థులకు అవగాహన ఉండాలి
### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యానారాయణమూర్తి



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యానారాయణమూర్తి

నర్సీపట్నం : లౌకికవాద పరిరక్షణపై అవగాహన ఉండాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యానారాయణమూర్తి అన్నారు. స్థానిక శ్రీకృష్ణాపేలస్‌లో బుధవారం ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'లౌకికవాద పరిరక్షణావిద్యార్థుల పాత్ర' అనే అంశంపె సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యానారాయణమూర్తి మాట్లాడుతూ దేశంలో పై అంశంపై దాడులు, ప్రతి దాడులు జరుగుతున్నాయన్నారు. స్వాతంత్రం ఉద్యమం తర్వాత ఎంతో ఉద్యమాలు జరిగాయన్నారు. దానిలో పాలుపంచుకున్నవారు ఎంతో మంది విద్యార్థులు ఉన్నారన్నారు. హైస్కూల్ విద్యార్థి దశ నుంచి దేశ రాజకీయాల పట్ల అవగాహన ఉండేదన్నారు. ఆ రోజు టీవీల, రేడియో అందుబాటులో లేదన్నారు. సెల్‌ఫోన్ అసలు ఊహించలేమన్నారు. అయినా దేశ రాజకీయాలపై ఎంతో అవగాహన ఉండేదన్నారు. దేశ రాజ్యాంగం ప్రకారం పౌరులకు సంబంధించిన హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినందుకు జర్నలిస్టు గౌరీలంకేశ్ హత్య జరిగిందన్నారు. చెడుపు చల్లంగి మీద కొంత మంది దాడులు చేస్తున్నారని, ప్రభుత్వం చట్టం చేసి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మహారాష్ట్రలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్న వారిని హత్య చేశా రన్నారు. ఇలా దేశంలో ఎన్నో హత్యలు జరుగు తున్నాయన్నారు. గుజరాత్‌లో దళితులపై దాడులు చేయడం దారుణమన్నారు. కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎజె.స్టాలిన్, సిపిఎం జిల్లా నాయకులు లోకనాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ, సిపిఐ నర్సీపట్నం రూరల్ కార్యదర్శి జి.గురుబాబు, నర్సీపట్నం టౌన్ సెక్రటరీ రుత్తల పెదబుజ్జి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామునాయుడు, ఆర్.దొర బాబుడి. సత్తిబాబు, కేవిపిఎస్ నాయకులు ఈరెల్లి చిరంజీవి, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, రమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర, విద్యార్థులు సుమారు 400 మంది వరకు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు ప్రారంభం


సిసి రోడ్డును ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల 4వ వార్డు కాపువీధిలో రూ.16లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ.3కోట్లు నిధులు వచ్చాయన్నారు. అందులో భాగంగా 4వ వార్డుకు గాను రూ.10లక్షల నిధులు ఇస్తున్నామన్నారు. ఈ వార్డులో 103 మందికి గాను జి3 ప్లాట్లు ఇచ్చామన్నారు. ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కోఆప్షన్ సభ్యులు దాడి రామకృష్ణ(బుజ్జి), టీడీపీ నాయకులు చినరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ వెంకటరమణ మృతి

రోలుగుంట : మండలంలోని జె.నాయుడుపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి కిల్లాడ వెంకటరమణ గత నాలుగు రోజులుగా విశాఖపట్నంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయన ఎంపిపి, గ్రామ సర్పంచ్ అనేక పదవులు పొందారు. ఈయన మృతి పట్ల గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈయన మృతి గ్రామానికి తీరని లోటని ప్రజలు వాపోతున్నారు.

## వచ్చే నెల 6న అంబ్కేదర్ విగ్రహం ఆవిష్కరణ

కొయ్యూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని వచ్చే నెల 6న ఆవిష్కరించనున్నట్లు అంబేద్కరడ్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ అధ్యక్షుడు సీదరి సన్యాసిరావు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయానికి వెళ్లే దారిలో విగ్రహావిష్కరణ కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర నేతలు, స్వాతంత్ర సమర యోధుల విగ్రహాలను కూడా రానున్న కాలంలో ఏర్పాటు చేస్తామన్నారు. భూమి పూజ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి ఎస్.సూరిబాబు, సమన్వయకర్త సత్యరాజ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.రమేష్, కోశాధికారి వరలక్ష్మి, ఉపాధ్యక్షుడు జి.చిన్నారావు, కమిటీ సభ్యులు ఎంపిడిఒ ఇమ్మానుయేలు, ఎంఇఒ బోడం నాయుడు, తహసీల్దార్ రమాదేవి, టీడీపీ నాయకులు ప్రసాద్, రాజేంద్రపాలెం వైద్యులు ప్రసన్న ఉన్నారు.

ఇళ్లు, అపార్ట్‌మెంట్, ఇళ్ల స్థలములు కొనాలన్నా, అమ్మాలన్నా, తనఖా, అన్ని రకముల లోన్ సదుపాయములు బ్యాంక్ ద్వారా సమకూర్చుటకు సంప్రదించగలరు.
79815 79817

**BEFORE THE HONOURABLE PRESIDING OFFICE, DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
**S.A.309/2012**

**Between :**
Noonela Appalaswamy & 15 others ... Applicants/3rd Parties
**And:**
1. The Andhra Bank, rep by its Chief Manager & authorised officer, Jaganyakpur Branch, Kakinada, East Godavari District.
2. The Kanchuboina Sanni Babu
3. The M/s. Hanuman Traders, Contractors, M/s Bhagya Lakshmi Boiled & Raw Rice Mill, East Godavari District rep by its Managing Partner Totakura Subba Rao
4. Totakura Surya Chandra Rao S
5. Narala Setti Pulla Rao
6. The Tahsildar, Pendurthi Mandal, Visakhapatnam
7. Smt.Kanchuboina Appayyamma
8. Kanchuboina Phani Kumar
9. Kanchuboina Vandana (being minor Rep.by her mother, next friend and Natural guardian i.e. 7th respondent ... Respondents

**To**
**R-7)** Smt.Kanchuboina Appayyamma, W/o. Late Sannibabu, residing at D.No.12-31, Appannapalem h/o. Vepagunta, Pendurthi Mandal,Visakhapatnam.
**R-9)** Kanchuboina Vandana, D/o. Late Sannibabu, (being minor represented by her mother, next friend and natural guardian the 7th respondent herein).

**NOTICE**

Whereas the appellants/3rd parties has instituted the above S.A under Section 17 (3) (1) of Securitization and Reconstruction of Financial Assets and of Security Interests Act 2002-against you for grant stay of all further proceedings in pursuance of possession notice Dt.14-10-2012 issued by 1st respondent Andhra Bank, to declare that the appellants are having right, title, possession and enjoyment of the schedule property; for costs of the litigation and for other reliefs.

You are hereby required to attend on **23-11-2017 at 11-00 A.M** in the forenoon at DRT, Department of Finance, D.No 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Dabagardens, Visakhapatnam, in person by Pleader/Advocate duly instructed, as to why the reliefs prayed in the said appeal should not be granted.

**Take notice that in case of default, the appeal will be heard and determined in your absence**
**Given Under My hand and seal of this Tribunal on this 10th day of Nov 2017**

**REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గాజువాక**
**OS No:22/2017**

మధ్య
యలమంచిలి శ్రీనివాస ...వాది
మరియు
ఎండ నరసింహామూర్తి ...ప్రతివాది

**ప్రతివాదికి దావా సమాన్లు**

To,
శ్రీ ఎండా నరసింహామూర్తి S/o.లేటు వరహాలు
వయస్సు సుమారు 43 సం॥లు
C/o. సుబ్బారావు కిరాణా & ఫేన్సి స్టోరు
DNo 25-1-85, కొత్త కర్నవాని పాలెం,
పెదగంట్యాడ, విశాఖపట్నం-44

పై నుదహరించిన వాది గారు, మీ నుండి దావా సొమ్ము రాబట్టుకునే నిమిత్తం, మీ మీద పైన పేర్కొనబడిన కోర్టులో దావా దాఖలు చేయగా, మీ హాజరు నిమిత్తం తే **30-11-2017ది** నాటికి కోర్టువారు వాయిదా వేసియున్నారు. కావున సదరు తే **30-11-2017దిన ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీచే సరియైన భోగట్టా ఇవ్వబడిన వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరుకావలెను. అలా కాని యెడల పై వాజ్యం, మీ పరోక్షంలో తీర్మానం జరుపబడునని తెలియజేయడమైనది.

**కోర్టు వారి ఆర్డరు ప్రకారం**

డి.వి.రామారావు
అడ్వకేటు
D.No 25-1-23/3,
గోపాలరెడ్డినగర్
పెదగంట్యాడ
విశాఖపట్నం-44
సెల్ నెం: 9849595933
8520085448

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గాజువాక**
**OS No:241/2016**

మధ్య
పోతల వెంకట నాగేశ్వరరావు ...వాది
మరియు
కత్తి ప్రసాద్ ...ప్రతివాది

**ప్రతివాదికి దావా సమాన్లు**

To,
కత్తి ప్రసాద్ S/o.లేటు కాటయ్య
వయస్సు సుమారు 45 సం॥లు
Flat No TF3, సిరి మాన్సన్, వెంకటేశ్వర కోలనీ,
శీలానగర్, విశాఖపట్నం-12.

పైన తెలిపిన వాది, మీ నుండి దావా సొమ్ము రాబట్టుకునే నిమిత్తం, మీ మీద పైన పేర్కొనబడిన కోర్టులో దావా దాఖలు చేయగా, మీ హాజరు నిమిత్తం తే **21-11-2017ది** నాటికి కోర్టువారు వాయిదా వేసియున్నారు. కావున సదరు తే **21-11-2017దిన ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీచే సరియైన భోగట్టా ఇవ్వబడిన వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరుకావలెను. అలా కాని యెడల పై వాజ్యం, మీ పరోక్షంలో తీర్మానం జరుపబడునని తెలియజేయడమైనది.

**కోర్టు వారి ఆర్డరు ప్రకారం**

డి.వి.రామారావు
అడ్వకేటు
D.No 25-1-23/3,
గోపాలరెడ్డినగర్
పెదగంట్యాడ
విశాఖపట్నం-44
సెల్ నెం: 9849595933
8520085448

# బి.సి.బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కోర్టు న్యాయమూర్తులు



భీమునిపట్నం : భీమునిపట్నం కోర్టు న్యాయమూర్తులు భీమునిపట్నం బీచ్‌రోడ్‌లో గల బి.సి.బాలికల వసతి గృహాన్ని భీమిలి నాలుగవ మెట్రో పాలిటిన్ మేజిస్ట్రేట్ కె మురళీ మోహన్, ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎం.సుదారాణి హాస్టల్‌ను ఆకస్మిత ముగా తనిఖీ చేశారు. హాస్టల్ నిర్వాహుకులు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని వండిన పదార్ధలు శుచిగా ఉండడం లేదని, హాస్టల్ భవనాలు శిధిలావస్థలో వున్నాదని, ఇందులో ఉండేందుకు భయంగా వున్నాదని. అలాగే బాత్ రూమ్స్ కూడా సరిగా లేవని బాలికలు న్యాయమూర్తుల దృష్టి కి తీసుకువచ్చారు. హాస్టల్ నిర్వహణ అద్వానంగా ఉండడంపై న్యాయ మూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు సమస్యల పరిష్కా రానికి తగిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

# పుదుచ్చేరిలో వ్యాసరచన, క్రీడాపోటీలు

యానాం : ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని పుదుచ్చేరి ప్రభుత్వం మత్స్య మరియు మత్స్యకార సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల విద్యార్ధులకు వ్యాసరచన, క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెకల్టర్ దడాల గొంతయ్య ఒ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. ఈ నెల 17 18 19 తేదీల్లో వ్యాసరచన, వాలీబాల్ ఈతల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు 14 సంవత్సరాలలోపు మత్స్యకార బాలికలకు లెమన్ అండ్ స్పూన్ రేస్, మహిళలకు మ్యూజికల్ చైర్స్, పురుషులకు టగ్ ఆఫ్ వార్, నావల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

పోటీలో పాల్గొనే వారు తమ పేర్లు నమోదు చేయించు కోవాలన్నారు. విజేతలకు మత్స్యకార దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం చేస్తారన్నారు.

# కేంద్రమంత్రులను కలిసిన మంత్రి మల్లాడి



యానాం : పుదుచ్చేరి రాష్ట్రానికి సంబంధించి పలు సమస్యలపై కేంద్ర మంత్రులను పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి నారాయణసామి, ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు కలిసి చర్చించారు. బుధవారం ఉదయం పుదుచ్చేరి నుండి ఢిల్లీ వెళ్ళిన వీరు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి ఆశోక గజపతిరాజును కలిసి తిరుపతి, బెంగుళూరు, కొచ్చిన్, చెన్నై, కొయ్యంబత్తురు, ముంబాయిలకు పుదుచ్చేరి విమాన సర్వీసులు నడపాలని విజ్ఞప్తిచేశారు. అలాగే కేంద్ర మత్స్య, వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్‌ను కలిసి మత్స్యకార సేవింగ్ స్కీమ్‌కు సంబంధించి ఇవ్వవలసిన నిధులు తక్షణం విడుదలచేయాలని కోరారు.

సుమారు రూ. 7 కోట్లు రావాలసి ఉందని దీనికి కోటి రూపాయలు విడుదల చేస్తామని మంత్రి తెలపడంతో మంత్రి మల్లాడి అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపు ప్రాంతాన్ని సందర్శించిన

## సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ

ఆలమూరు : మండల పరిధిలోని జొన్నాడ ఇసుక ప్రాంతాన్ని బుధవారం రాజమండ్రి సబ్ కలెక్టర్ సి.ఎమ్. సాయికాంత్ వర్మ సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్ కె.పద్మావతిని, జొన్నాడ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డిలను ర్యాంపు ప్రారంభంపై పలు వివరణలు అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్, మైనింగ్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరలో ర్యాంపు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ ముందుగా జొన్నాడలో నిర్మాణం పూర్తయిన గ్రామ రెవిన్యూ కార్యాలయ భవనాన్ని చొప్పెల్ల, నర్సిపూడి, పెనికేరు గ్రామాలలోని ల్యాండ్ కన్వర్షన్లకు దరఖాస్తు చేసుకొన్న భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతితో పాటు డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, ఆర్.ఐ. సయ్యద్ హుస్సేన్, విఆర్వోలు టి.సూర్య ప్రకాశరావు, ప్రసాద్, సుదర్శనరావు, బాపనయ్య లు పాల్గొన్నారు.

# నేరాలు అదుపుచేయడానికి సిసి కెమెరాలు

పెద్దాపురం : నిత్యం పెరుగుతున్న నేరాల సంఖ్య అధికం అవుతున్న నేపథ్యంలో వాటిని నివారించేందుకు ప్రభుత్వం సిసి కెమెరాలను మంజూరుచేసిదని పెద్దాపురం డిఎస్‌పి చిలక రామారావు తెలిపారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలీసు డివిజన్ పరిధిలోగల సిఐలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డివిజన్‌లోగల ప్రధాన కూడలిల్లో వీటిని ఏర్పాటుచేయడంవలన నేరస్థులు తప్పించుకోలేరన్నారు. ఇకపై తనిఖీలుచేసి పట్టుకొనిఒ వారి తల్లిదండ్రులపై కేసులు నమోదుచేయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌స్థాయి పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వండి

పెద్దాపురం : జగ్గంపేట పంచాయతీలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇళ్ళు నిర్మించుకోవడానికి స్థలాలు కేటాయించాలని కోరుతూ రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. జగ్గంపేట పంచాయతీలో పోలవరం కాలువ ప్రక్కనున్న ఇరిగేషన్ శాఖకు చెందిన భూమి నిరుపయోగంగా ఉన్నదని, అందులో ఇళ్ళు నిర్మాణానికి అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ ధర్నాలో పలువురు రైతు కూలీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కనకాలపేటలో న్యాయసేవా సదస్సు

యానాం : యానాం తాలూకా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, సబ్‌జడ్జి ఎఎస్ హరిహర కుమార్ ఆధ్వర్యంలో న్యాయ సేవా సలహా అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం కనకాలపేటలోని లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు ఆ గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జాతీయస్థాయిలో చేపట్టిన కార్యక్రమం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాజేటి నటరాజన్, సలాది దుర్గా శ్రీనివాసు, ఎస్‌ఎంటి భాష, కమిటి విజయ్‌కుమార్, అంభిక, రామకృష్ణ, బృందం తదితరలు పాల్గొన్నారు.

## జూనియర్ న్యాయవాదులకు ప్రోత్సాహకం

యానాం : పుదుచ్చేరిలోని విధులు నిర్విహిస్తున్న జూనియర్ న్యాయవాదులకు నెలకు 3000 చొప్పున స్టైఫండ్ ఇవ్వడానికి వీలుగా ముఖ్యమంత్రి వి. నారాయణసామి నిధులు కేటాయించారని న్యాయశాఖ అండర్ సెక్రటరీ ఎ. మురుగువేల్ తెలిపారు. దీనికోసం ఈ నెల 20 లోగా జూనియర్ న్యాయవాదులు దరఖాస్తులు చేయాలంటూ పుదుచ్చేరి బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడికి సమాచారం పంపారు.

# యానాం కోపరేటివ్ సొసైటీకీ అవార్డు

యానాం : జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా సొసైటీలకు ఇచ్చే ప్రోత్సాహక అవార్డుకు ది యానాం కో స్టోర్స్ లిమిటెడ్ ఉత్తమ నిర్వహణ సొసైటీగా పదవసారి ఎంపిక అయినట్లు కోపరేటివ్ అడ్మినిస్ట్రేటర్ లంకా విద్యా సాగర్ తెలిపారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి చేతులమీదుగా అవార్డును కోపరేటివ్ సంస్థ ప్రతినిధి మంగళవారం పుదుచ్చేరిలో అందుకున్నారన్నారు.

# మొక్కల పెంపకంతో పర్యవరణానికీ మేలు

తాళ్లరేవు : మొక్కల పెంపకంతో పర్యవరణానికి మేలు జరగుతుందని వాటి సంరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపాడాలని లైన్స్ క్లబ్ జిల్లా కాబినెట్ సభ్యులు నడెంపల్లి వినోద్ అన్నారు. తాహశీల్దార్ ఆవరణంలో లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నాటిని ప్రతి మొక్కకు టీగార్డులను ఏర్పాటుచేశారు ఇక్కడ నాటిన మొక్కలను సంరక్షించాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ వేలూరి సూరిబాబు, అధ్యక్ష కార్యదర్శులు పి. శ్రీనివాసురాజు, జి సతీష్, కోశాధికారి టి. కృష్ణమూరి, ఎన్. దత్తూ, కె. వీర్రాజు, ఎవివి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహం తొలగింపు ప్రతిపాదనను వ్యతిరేకించిన కాంగ్రెస్ నాయకులు

తాళ్లరేవు : పిహెచ్‌సి అభివృద్ధి పేరుతో ఆసుపత్రి ఆవరణలో నిర్మాణానికి విధులకు ఎలాటి అటంకంలేని ప్రహరీని ఆనుకొని వున్న మాజీ ప్రధానమంత్రి దివంగతనేత రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి వేరేచొట నిర్మిస్తామన్న ఆసుపత్రి పాలకవర్గం ప్రతిపాదనను మండల కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకించారు. ఈ విషయంపై బుధవారం మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్‌ను కలిసి తమ వ్యతిరేకతను వినతిపత్ర రూపంలో జిల్లా కాంగ్రెస్ ఎస్‌సీ విభాగ చైర్మన్ కాశీ లక్ష్మణసామి నియోజకవర్గ బాధ్యులు గంగిరెడ్డి త్రినాదరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కె. చంద్రశేఖర్, ఎస్ . వెంకటరావు, జి. భాస్కంరావు, పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు అండగా ఉంటా

## - మేయర్ పావని

## మేయర్ పావని దంపతులకు ఘన సన్మానం



కాకినాడ : క్రైస్తవులకు అన్ని విధాలా అండగా ఉంటానని నగర మేయర్ పావని పేర్కొన్నారు. కాకినాడ సిటీ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నగర మేయర్ సుంకర పావనితిరుమలకుమార్ దంపతులను దుశ్శాలువా, గజమాల, పూల కిరీటంలతో ఘనంగా సత్కరించారు. స్థానిక ఎల్విన్ పేట ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో సిటీ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బిషప్ జ్యోతి కుమార్ రెడ్డి ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మేయర్ పావనితిరుమలకుమార్ దంపతులకు ప్రార్థనలు చేసి దైవదీవెనలు అందించారు. ఈ సందర్భంగా మేయర్ పావని మాట్లాడుతూ క్రైస్తవులకు కావలసిన అన్ని సహాయ సహకారాలను అందించగలనని హామీ ఇచ్చారు.

నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకర తిరుమలకుమార్ మాట్లాడుతూ నగరపాలకసంస్థ ఎన్నికలలో టిడీపీని గెలిపించిన క్రైస్తవ సోదరసోదరీమణులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవులు టిడిపీ వెంటే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెవ. జాకబ్, రెవ.జోసఫ్ బెన్ని, రెవ. శ్యాంబెన్ని, రెవ.బి. జాన్‌బెంజి, రెవ.ఎస్‌వి. రత్నం, రెవ.ఎంవిపి విజయకుమార్, కాకినాడ ఫెలోషిఫ్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# భీమునిపట్నం గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన



భీమునిపట్నం : భీమునిపట్నం గ్రంథాలయంలో ఈ రోజు విలువైన గ్రంధాలు, రిఫెరెన్స్ , బాలసాహిత్యం, ఆధ్యాత్మిక గ్రంధాలూ, దేశనాయుకులు, మొదలగు విలువైన పుస్తక ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు బాలబాలికలు, రీడర్స్, విద్యార్థులు, ఈ ప్రదర్శన పాల్గొన్నారని. గ్రంథాలయాదికారిణి ఎన్ .రాధిక తెలియజేసారు.

# మత్స్యకార వర్గాన్ని ఎస్టీలో చేర్చాలి

## - రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లిపిల్లి ఎల్లాజీ

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం అధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రపంచ మత్స్యకారు దినోత్సవం జరుగుతుందని వ్యవస్థాపక అధ్యక్షులు అల్లిపిల్లి ఎల్లాజీ తెలిపారు. విజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ఆర్కేబీచ్ దగ్గర సీ పార్లర్ క్యాంటీన్ వద్ద ఈ వేడుకలు జరుగుతాయన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చుతామని చెప్పిమోసం చేస్తున్నారని ఇప్పటికైనా ఈ వర్గాన్ని ఎస్‌టీ వర్గంలో చేర్చాలని డిమాండ్ చేశారు. దివీస్ ఫ్యాక్టరీ వ్యర్థపదార్థాలు సముద్రంలో కలుస్తుండటంతో మత్స్య సంపద తగ్గిపోతుందని దీనివలన మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ మత్స్యసంపద వలన ఏటా 3600 కోట్ల రూపాయలు విదేశిమారకద్రవ్యం వస్తున్న మత్స్యకారుల బడ్జెట్‌లో కేవలం 186 కోట్లు మాత్రమే కేటాయించడం దారణమాన్నరు. మత్స్యకారులకు పెన్షన్, గిరిజనుల మాదిరిగా 1/70 చట్టాన్ని అమలుచేయాలని కోరారు. మెకనైజడ్ బోట్లు, ట్రాలర్లు సబ్సిడీ రూపంలో మంజూరుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, పేర్ల భూలోకరావు, దాసరి సత్తయ్య, అత్తిలి అప్పారావు, గణేష్‌కుమార్, చిన్నారావు, కె, ధనరాజు, బి. రమణ, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్లకు లైసెన్సుల మంజూరుకు కృషి

## కౌన్సిల్ ఆఫ్ రీఫార్మ్‌డ్ చర్చెస్ ఇన్ ఇండియా ప్రతినిధులు

## - కాకినాడలో డిసెంబరు 17న గ్రాండ్ క్రిస్మస్




కాకినాడ : రాష్టంలోని క్రీస్తు సువార్తను అందించే పాస్టర్లకు క్రీస్తు సంఘాలను నిర్వహించుకోవడానికి ప్రభుత్వం లైసెన్సు విధానాన్ని అమలుపరుస్తుందని, పాస్టర్లకు కావలసిన శిక్షణ, ధృవీకరణపత్రం, లైసెన్సులను కౌన్సిల్ ఆఫ్ రీఫార్మ్‌డ్ చర్చెస్ ఇన్ ఇండియా (సిఆర్‌సిఐ) అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక రాయల్‌పార్క్ హెటల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సిఆర్‌సీఐ ప్రతినిధులు, జిల్లాలోని క్రైస్తవ ఫెలోషిప్ ప్రతినిధుల సమావేశం జిల్లా డయాస్ రెవ.డా.సిబిఐ సుకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సిఆర్‌సిఐ ప్రతినిధులు ఆర్క్ బిషప్ రెవ.డా.జి. విజయరాజు, సెక్రటరీ రెవ.డా.ఎం.జాన్‌మోజెస్, రిజిస్ట్రార్ రెవ.డా.విజయ్‌కుమార్, బిషప్ రెవ.ఐ.వైస్రాయ్, మైనార్టీ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ రెవ.జి.రాజభూషణం, కృష్ణా, గుంటూరు, ప్రెసిబేటరరీ రెవ.కె.నెతానియేల్ నాయక్‌లు పాల్గొని మాట్లాడుతూ రాష్టంలోని 90 శాతం మంది పాస్టర్లకు లైసెన్సులు లేవని, వీరికి సిఆర్‌సిఐ తరుపున శిక్షణ ఇచ్చి ధృవపత్రాలతోపాటు లైసెన్సులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇటీవల జిల్లా నగరాలలో పాస్టర్లకు లైసెన్సులు ఉన్నాయా లేవా అనే విషయాన్ని తెలుసుకోవడం కోసం సర్వే నిర్వహించిందని, ఆ సర్వేలో 90శాతం మంది పాస్టర్లకు లైసెన్సులు లేవని నిర్ధారించడం జరిగిందన్నారు. లైసెన్సులు ఉన్న పాస్టర్లకు మాత్రమే క్రీస్తు సంఘాలను నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు.

రాబోయే రోజుల్లో ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలకు అనుగుణంగా తమ సంస్థ పాస్టర్లకు తర్ఫీదు నిచ్చి పట్టాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాస్టర్లందరూ సిఆర్‌సిఐ భద్రత,భరోసాలను అందించమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. సిఆర్‌సిఐ సంస్థ అభివృద్ధికి పాస్టర్లు కృషి చేయాలని కోరారు. అలాగే డిసెంబరు 17న కాకినాడ మెక్లారిన్ మైదానంలో జరిగే గ్రాండ్ క్రిస్మస్‌కు ప్రతీ ఒక్కరూ తరలివచ్చి పండుగను విజయవంతం చేసి దైవ దీవెనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో ఫిలోషిప్ ప్రతినిధులు, బిషప్‌లు, రెవరెండ్లు, డాక్టర్లు, పాస్టర్లు తదితరులు హాజరయ్యారు.

# వనతి క్వీన్స్ ప్రతినిధులు నగదు ప్రోతాజ్సహకాలు

ఆలమూరు : వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ స్థానిక వనిత క్వీన్స్ ప్రతినిధులు ఏడుగురు విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు అందించారు. స్థానిక రాఘవేంద్ర స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సరస్వతీ పథకం క్రింద ఒక్కొక్కరికి రూ. 750/- లు చొప్పున కొల్లూరి అనూహ్య, కట్టమూరి స్వప్న, సబ్బిశెట్టి వంశీ, కంచర్ల అనిత, చల్లా ప్రసాద్, కొత్తపల్లి సంతోష్, ఖండవిల్లి అశ్వితలకు ఈ నగదు అందించారు. ఈ కార్యక్రమంలో వనిత క్వీన్స్ ప్రతినిధులు వెత్సా లక్ష్మి, కె.స్వాతి, కె.మల్లిక, వి.సౌజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆలమూరులో కానరాని గ్రంధాలయ వారోత్సవాలు



ఆలమూరు : జిల్లాలో మంగళవారం నుండి 50వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించబడ్డాయి. అయతే మండలానికి ఏకైక ద్వితీయ శ్రేణికి చెందిన ఆలమూరులోని ఓరుగంటి బాపినీడు, వీరభద్రమ్మ శాఖా గ్రంథాలయంలో మాత్రం వారోత్సవాలు కానరాలేదు. వివరాలలోకి వెళితే ప్రతి సంవత్సరం గతంలో ఇక్కడ పనిచేసే గ్రంధాలయాధికారి పి. సుబ్రహ్మణ్యం స్థానిక పెద్దల ఆర్థిక సహాయంతో, పాఠకుల సహాయ సహకారాలతో వారం రోజులు పాటు విద్యార్థులకు వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహించి, ముగింపు కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి విజేతలకు బహుమతులు అందించడం జరిగేది. ఈ వారం రోజులు గ్రంధాలయంలో విద్యార్థులు, పాఠకులతో కళకళలాడుతూ వుండేది. ఇటీవల సదరు గ్రంధాలయ అధికారి సుబ్రహ్మణ్యాన్ని కపిలేశ్వ రపురం మండలంలోని అంగర శాఖా గ్రంధాలయానికి బదిలీ చేసారు. సిబ్బంది కొరతతో ఆయన్నే మద్యాహ్నం పూట ఆలమూరు గ్రంధాలయాన్ని పూర్తిగా మూసివేయకుండా తెరిచేలా ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో ఆయన సెలవు పెట్టినా ప్రభుత్వ సెలవులలోను రెండు గ్రంధాలయాలు మూతపడటం జరుగుతుంది.

ఈ నేపద్యంలో నవంబర్ 14 నుండి 20 వరకు జరిగే గ్రంధాలయ వారోత్సవాలు పూర్తి స్థాయి గ్రంధాలయ అధికారి విధులు నిర్వహించుచున్న అంగర శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్నట్లు విశాలాంధ్ర అడిగిన ప్రశ్నకు ఆయన వివరిం చారు. జిల్లాలోని గ్రంధాలయాల్లో కొత్త నియామ కాలు లేకపోవడంతో చాలా గ్రంధాలయాలు మూత పడగా పలు గ్రంధాలయాల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పని చేస్తుండటంతో ప్రజలకు విజ్ఞాన భాండాకారాలుగా పిలిచిన గ్రంధాలయాలు నేటి ప్రభత్వాలు పట్టించుకోక పోవడంతో నిర్వీర్యం స్థాయికి చేరుకున్నాయని పలువురు ఆందోళ వ్యక్తం చేస్తున్నారు

# చిత్రభాను



### కొత్త క్లాతింగ్ బ్రాండ్‌తో

# దీపికా పదుకొణే

సినిమాలతో పాటు యాడ్ ఫీల్డ్‌లో కూడా రెండు చేతులా సంపాదిస్తున్నారు బాలీవుడ్ హీరోయిన్లు. ఈ జాబితాలో డస్కీబ్యూటీ దీపికా పదుకొనే మిగతా భామల కంటే ముందంజలో ఉంది. అయితే సినిమాలు, యాడ్ ఫిల్మ్స్‌తో పాటుగా తాజాగా ఆన్ లైన్ మార్కెట్ లో బిజినెస్ స్టార్ట్ చేసేందుకు రెడీ అయిందట దీపికా. ఇందుకోసం ఆన్ లైన్ ఫ్యాషన్ పోర్టల్ మైంత్ర ను సెలెక్ట్ చేసుకుందట. దీనిలో దీపికా సొంత బ్రాండ్ అయిన 'ఆల్ అబౌట్ యూ' దుస్తులను విక్రయించబోతున్నారని టాక్.

సినిమాల్లో మరో పక్క యాడ్ ఫీల్డ్ లో తనకు ఫుల్ పాపులారిటీ లభిస్తుండటంతో ఈ క్రేజ్‌ను తన ఆన్ లైన్ బిజినెస్ ద్వారా క్యాష్ చేసుకోడానికి దీపికా ప్రయత్నిస్తోంది. యితే అవి కేవలం ఆడవారికే ప్రత్యేకం. ఆమె చెప్పేది దేని గురించి అంటే....లేడీస్ ఫ్యాషన్ గురించే.

ఇప్పుడు ఈ అమ్మడు కూడా సొంత దుకాణం తెరిచింది. కానీ అది కేవలం ఆన్లైన్లో అవడం విశేషం. ఈమధ్య బాగా ఊపుమీదున్న ఆన్లైన్ సెగ్మెంట్ ని దీపిక బాగానే ఒంటపట్టించుకుంది. ఈ బ్రాండ్ పై మహిళల దుస్తులను మాత్రమే విక్రయిస్తారు. నేటి తరం మహిళామణులు కోరుకునే ఫ్యాషన్ కి అనుగుణంగా అన్ని రకాలు ఉంటాయని చెప్తోంది దీపిక.

ఇందుకోసం ఆన్ లైన్ ఫ్యాషన్ పోర్టల్ మింత్ర ను సెలెక్ట్ చేసుకుంది. "ఆల్ అబౌట్ యు" అంటూ ఓ కొత్త క్లాతింగ్ బ్రాండ్ ను స్టార్ట్ చేసింది దీపికా పదుకొనే. ఈ కామర్స్ పోర్టల్ మింత్రా తో కలిసి ఈ బ్రాండ్ ను లాంచ్ చేసిన దీపిక.. ఆ బ్రాండ్ డ్రెస్సులు వేసుకుని తెగ పోజులు ఇచ్చేసి.. ఫోటోలు దిగేసింది.

# బన్నీ కొత్త లుక్



బన్నీ లుక్ బయటకు వచ్చేసింది స్టైలిష్ స్టార్... ఈ ట్యాగ్ లైన్ ని ఎప్పటికప్పుడు నిలబెట్టుకుంటూనే ఉంటాడు అల్లు అర్జున్, ప్రతీ సినిమాకీ బన్నీ స్టైల్ లో కొత్త మార్పు కనిపిస్తూ ఉంటుంది ఆర్య 2 నుంచీ ప్రతీ కొత్త ప్రాజెక్ట్ లోనూ స్టైల్ లో తనదైన కొత్త మార్క్ చూపిస్తూ వస్తున్నాడు ఈ అల్లు హీరో. డీజే తో కాస్త డల్ అయినా మళ్ళీ తన పాత జోష్‌తో నా పేరు సూర్య సెట్స్ మీదకి వచ్చాడు. ఈ సినిమా కోసమే కొత్త లుక్ లోకి మారిపోయాడు బన్నీ, సమంతా-నాగ చైతన్య రెసెప్షన్ లో సరికొత్త హెయిర్ స్టైల్ తో కనిపించాడు. సహజంగా కేరక్టర్ ఏదైనా.. తమ స్టైలింగ్ నే కంటిన్యూ చేయడం గతంలో ఉండేది. కానీ ఇప్పుడు కేరక్టర్ కు తగినట్లుగా మారిపోతున్నారు స్టార్ హీరోలు. నా పేరు సూర్య చిత్రంలో ఆర్మీ మనిషిగా కనిపించనున్న బన్నీ.. ఇప్పుడు అదే లుక్ ను చూపించేయబోతున్నాడు. ఇప్పుడు నా పేరు సూర్య అంటూ రైటర్ వక్కంతం వంశీతో కొత్త సినిమా చేస్తున్నాడు బన్నీ.

ఈ మూవీ షూటింగ్ మొదలయ్యి.. కొన్ని నెలలు అవుతున్నా.. ఇప్పటివరకూ మూవీకి సంబంధించిన చిన్న లీక్ కూడా బయటకు రాలేదు.

రిలీజ్ కి ఇంకా ఆరు నెలల సమయం ఉంది కాబట్టి.. అప్పుడే ఫస్ట్ లుక్ ఎక్స్ పెక్ట్ చేయడం కూడా సాధ్యం కాదు.

అయితే.. ఇప్పుడు నాగచైతన్య-సమంతల రిసెప్షన్ కారణంగా.. తన తర్వాత చిత్రంలో అల్లు అర్జున్ లుక్ ఏంటో జనాలకు తెలిసిపోయింది.

# రెండో పెళ్లిపై పవన్ ఓ మాట చెప్పారు.. రేణు దేశాయ్

పవర్ స్టార్ మాజీ భార్యగా రేణు దేశాయ్ అందరికీ సుపరిచితులు. పవన్ నుంచి విడిపోయిన తర్వాత ఈ మధ్య టెలివిజన్ యాంకర్‌గా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. పవన్‌తో విడాకులు, రేణు దేశాయ్ రెండో పెళ్లి గురించి మీడియాలో పెద్ద చర్చ జరుగుతున్నది. రేణు రెండో పెళ్లి గురించి పవన్ ఫ్యాన్స్ తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రేణు దేశాయ్ ప్రముఖ మీడియా ఛానెల్‌తో మాట్లాడుతూ.. పలు విషయాలను వెల్లడించారు. రేణు దేశాయ్ వెల్లడించిన విషయాలు ఆమె మాటల్లోనే.. పవన్ కల్యాణ్‌తో విడిపోయిన తర్వాత నీకు మళ్లీ పెళ్లి అవసరమా అని ప్రశ్నించిన వాళ్లు ఉన్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నారు వారిని చూసుకోవచ్చుగా అని సూటిపోటి మాటలు అన్నారు. ఓ ఫ్యామిలీ ఉంటే బాగుండని నా పిల్లలు అనుకొంటారు. అఖీరా చాలా పరిణితి చెందిన అబ్బాయి. మమ్మీ పెళ్లి చేసుకో అని అఖీరా అడుగుతుంటాడు. వాళ్ల నాన్నను కూడా నా పిల్లలు అడిగిన దాఖలాలు లేవు. నా ముందైతే ఇప్పటివరకు అడుగలేదు. హైదరాబాద్‌లో ఎన్నడైనా పవన్‌ను అడిగి ఉంటారేమో. అయితే నా పెళ్లి అయితే అందరికి చెప్పి చేసుకొంటాను. నా పెళ్లి ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాను. పవన్ కల్యాణ్‌కు, నా మధ్య భార్యభర్తల గొడవలు ఎన్నడూలేవు. మేము ఎప్పుడూ గొడవ పడలేదు. మేము గొడవ పడటం నా పిల్లలు చూడలేదు. ఎప్పుడో ఓ సారి బాధతో ఉన్నప్పుడు మాత్రమే నా పిల్లలు చూశారు.



వ్యక్తిగతంగా నన్ను పవన్ కల్యాణ్ కోపం చేసిన సంఘటనలు లేవు. నా రెండో వివాహం గురించి కూడా పవన్ కల్యాణ్ కొన్ని సూచనలు చేశారు. నేను చేసుకోబోయే వ్యక్తి బ్యాక్‌గ్రౌండ్ గురించి ఆలోచించిన తర్వాతనే నిర?యం తీసుకోవాలని చెప్పారు.

# నేను అర్హుడినా... శివబాలాజీ



శివ బాలాజీ నిర్మించి.. నటిస్తున్న సినిమా స్నేహమేరా జీవితం. ఈ సినిమా ఈ నెల 17న రిలీజ్ కానుంది. సెకండ్ హీరోగా చేసిన చేసిన ఆర్య, స్ట్రైట్ హీరోగా చేసిన "ఇది మా అశోగ్గాడి లవ్ స్టోరీ" సినిమాల కంటే ఎక్కువ గుర్తింపు మొన్న వచ్చిన బిగ్ బాస్ షో తో వచ్చింది. బిగ్ బాస్ సీజన్ 1తో బుల్లితెర ప్రేక్షకులను మెప్పించిన శివాబాలాజీ నిర్మాతగా మారి వెండితెర ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమవుతున్నాడు. కాటమరాయుడులో పవన్ కల్యాణ్ సోదరుడిగా నటించిన శివబాలాజీ ఓ మల్టీ స్టారర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. బిగ్ బాస్ సీజన్ 1తో బుల్లితెర ప్రేక్షకులను మెప్పించిన శివాబాలాజీ నిర్మాతగా మారి వెండితెర ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమవుతున్నాడు. కాటమరాయుడులో పవన్ కల్యాణ్ సోదరుడిగా నటించిన శివబాలాజీ ఓ మల్టీ స్టారర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాలో శివబాలాజీతో పాటు ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల కీలకపాత్రలో నటిస్తున్నాడు. శివబాలాజీ సరసన యు.ఎస్‌కు చెందిన తెలుగు అమ్మాయి, క్లాసికల్ డ్యాన్సర్ సుష్మ యార్లగడ్డ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.ఇప్పుడు అతడికి ఫాలోయింగ్ పెరిగింది. ఇప్పుడు సరైన టైమింగ్ చూసి "స్నేహమేరా జీవితం" ట్రైలర్ లాంచ్ చేశాడు శివబాలాజీ. ఈ మధ్య రిలీజైన ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో బాగానే చర్చనీయాంశమవుతోంది. 1982 నాటి నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కడం విశేషం. శివబాలాజీతో పాటు రాజీవ్ కనకాల హీరోలుగా నటించారిందులో.

# అలా వస్తే చెప్పుతో కొట్టండి.. సిద్ధార్థ్



బొమ్మరిల్లు, నేను వస్తానంటే వొద్దంటానా చిత్రాలతో లవర్ బాయ్ ఇమేజ్ సంపాదించుకొన్న సిద్ధార్థ్.. గత కొద్దికాలంగా సరైన సక్సెస్ లేకుండా ఇబ్బంది పడుతున్నాడు. టాలీవుడ్ చాలాకాలంగా దూరమయ్యాడు. ఒడిదొడుకులుగా సాగుతున్న ప్రయాణం మధ్య తాజాగా గ ృహం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు.హారర్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన గ ృహం చిత్రంలో ఆండ్రియా జెర్మియా హీరోయిన్‌గా నటించింది. తమిళ్ ఘనవిజయం సాధించిన అవల్ చిత్రం తెలుగులో గ ృహంగా విడుదలవుతున్నది. ఈ నేపథ్యంలో హీరో సిద్దార్థ్ మీడియాతో ముచ్చటించారు. గ ృహం చిత్రం గురించి, తన వ్యక్తిగత జీవితం గురించి సిద్దార్థ్ వెల్లడించిన విషయాలు ఆయన మాటల్లోనే.. గ ృహం చిత్రం వాస్తవ కథతో రూపొందించాం. హారర్ చిత్రాలంటే కామెడీగా మారిన ఈ రోజుల్లో ఒక మంచి హారర్ చిత్రం చూశామనే సంత ృప్తిని కలిగిస్తుంది. ఈ చిత్రం ప్రేక్షకుడిని భయపెట్టించడంతోపాటు మంచి అనుభూతిని ఇస్తుంది. కమర్షియల్ హంగులతో పాటు సామాజిక కోణం కూడా ఉండటం ప్రేక్షకులను సంత ృప్తి పరిచే అంశం. గ ృహం చిత్రం సకుటుంబంగా చూసే చిత్రం కాదు. పిల్లలు అసలే ఈ చిత్రం చూడకూడదు. పిల్లలను థియేటర్లకు అనుమతించకూడదు. ఈ చిత్రంలో నటించిన ఓ పాపను కూడా సినిమా చూడటానికి నేను ఒప్పుకోలేదు. కుటుంబం అంతా వెళ్లడానికి ఈ చిత్రం గుడి కాదు. ఇది పక్కా హారర్ చిత్రం. మీరు ఈ మధ్యకాలంలో ఇలాంటి హారర్ చిత్రం చూసి ఉండరు. నేను సెన్సార్ బోర్డుకు ఏ సర్టిఫికెట్ ఇవ్వమని బలవంతం చేశాను. ఈ సినిమా అందరూ చూడాలని నేను ఆశపడటం లేదు. ఓ వర్గం ప్రేక్షకులు చూస్తే చాలు అనే ఫీలింగ్‌తో ఉన్నాను.

మిలింద్ రావు దర్శకత్వంలో వచ్చిన గ ృహం చిత్రానికి గిరిష్ అందించిన సంగీతం ప్రాణం లాంటింది. ఈ చిత్రానికి సౌండ్ డిజైన్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదుతేంగా కుదిరాయి. కలర్ ప్యాటర్న్ బాగా తెరమీద బాగా ఆకట్టుకొంటున్నాయి. యూనిట్ అంతా టీమ్‌గా పనిచేస్తే ఎలాంటి ఫలితం సాధించవచ్చో అనేది గ ృహం చిత్రం నిరూపించింది.

# విశాల్ ఆఫీసులో సోదాలు



ఇటీవల హీరో విజయ్ నటించి "మెర్సల్" చిత్రంలో జీఎస్టీ విధానానికి వ్యతిరేకంగా కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వీటిపై తమిళనాడు బీజేపీ శాఖ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. పైగా, ఈ చిత్రం పైరసీ వీడియోను తిలకించి ఈ డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండే రాజకీయ నేతలు పైరసీ సీడీని చూడటాన్ని కోలీవుడ్ చిత్ర పరిశ్రమ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా ఏకతాటిపైకి వచ్చింది. ఈనేపథ్యంలో విశాల్‌కు చెందిన చెన్నైలోని సినీ నిర్మాణ సంస్థపై వస్తు సేవల పన్ను ఇంటెలిజెన్స్ అధికారులు సోమవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

స్థానిక వడపళనిలోని విశాల్ ఫిల్మ్ కంపెనీలో సోదాలు జరగడంతో ఒక్కసారి తమిళ సినీపరిశ్రమలో కలకలం రేగింది. ఒక పక్క జీఎస్టీ అధికారులు లేనే లేదని చెబితే విశాలేమో దాడులు జరిగాయనీ, సోదాలు చేశారనీ చెప్పాడు, మొత్తం ఈ వ్యవహారమే ఒక మిస్టరీగా మారింది. ఇటీవల కోలీవుడ్ హీరో, తమిళనాడు చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు విశాల్ ఆఫీసులో వస్తు సేవల పన్ను నిఘా విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వడపళనిలోని విశాల్ ఫిల్మ్ కంపెనీలో సోదాలు జరపడంతో కోలీవుడ్‌లో కలకలం రేగింది.

విశాల్ తమిళ్ మూవీ మెర్సల్‌కు మద్దతు ప్రకటించడం వల్లే సోదాలు జరిగినట్టు సినీ వర్గాలు భావించాయి. అయితే ఆ సోదాల్లో అధికారులకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. కానీ తాజాగా ఈ ఐటీ రైడ్స్‌కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. సోదాల్లో కళ్ల చెదిరే డబ్బు వెలుగు చూసిందనేది ఆ వీడియో సారాంశం.

నిజానికి ఆ వీడియో విశాల్, అర్జున్ కలిసి నటిస్తున్న మూవీ ఇరంబు తిరై సినిమాలోని ఓ సీన్. అది విశాల్ సొంత సినిమా. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. ఆ సినిమాలోని ఓ చిన్న సన్నివేశాన్ని విశాల్ ఇంట్లో రైడ్స్ సీన్‌గా చిత్రీకరించి కొందరు వైరల్ చేస్తున్నారు. విశాల్ మాత్రం ఇది తన చిత్ర ప్రమోషన్‌కు ఉపయోగపడుతుందని లైట్ తీసుకున్నారు.

# ఏపీ అగ్రి హ్యాకథాన్ చిత్రమాలిక







ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడుకు సింహాద్రినాథుని ప్రసాదం, స్వామివారి చిత్రపఠాన్ని అందజేస్తేన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండ మాణిక్యాలరావు, సింహాచలం ఇ.ఓ. కోడూరి అచ్చుతరామచంద్రమోహన్‌లు అందజేశారు..











## పారిశ్రామిక ప్రగతిద్వారా ఉపాధి అవకాశాలు మెండు

- నూతన సాంకేతిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి
- పర్యాటక రంగాభివృద్ధికీ ప్రాధాన్యం
- ట్రేడ్‌ఫెయిర్‌ల నిర్వహణతో చేతివృత్తుల అనుసంధానం
- ఏపి పెవిలియన్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు



న్యూఢిల్లీ: సువిశాల కోస్తా తీరం కలిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక, పర్యాటక రంగాల అభివృద్ధితో దేశానికే తలమానికగా నిలిచే అవకాశాలు ఎన్నో వున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక గజపతి రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామిక ప్రగతి ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొంది ప్రజల జీవన ప్రమాణాల పెంపుతో రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెంది దేశ ప్రగతిలో ప్రధాన భూమిక నిర్వహించ గలదని అన్నారు. న్యూఢిల్లీలో ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14నుంచి 27వ తేది వరకు నిర్వహించనున్న ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌ను పురస్కరించుకుని ప్రగతి మైదాన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ పెవిలియన్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక గజపతి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మౌలిక వనరులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక, సామాజిక ప్రగతి కార్యక్రమాలలో ప్రజలు మమేకమై ఆర్థిక ప్రగతి వైపు పయనిస్తున్నారని అన్నారు. నూతన సాంకేతిక విధానాలను అనుసరిస్తూ దేశ విదేశాలలోని వివిధ సంస్థల సమన్వయంతో చేపట్టిన పారిశ్రామిక ప్రగతి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాల కల్పనవంటి కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా వున్నాయని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని సుదీర్ఘమైన కోస్తా తీరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన వరం లాంటిదని ఈ తీర ప్రాంతం పారిశ్రామిక, పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతో అనువైనదని అన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి వైపు పయనిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ రంగాల చేతివృత్తులను, ఉత్పాదకత రంగాలను ప్రోత్సహిస్తూ ట్రేడ్ ఫెయిర్‌లు నిర్వహించడం ద్వారా వివిధ రాష్ట్రాల మధ్య వ్యాపార, వాణిజ్య అనుసంధానం పెరిగి ఆయా రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి దోహద పడగలవని విశదీకరించారు. ఈ ఫెయిర్‌లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి ఆంధ్ర ప్రదేశ్ చేతివృత్తుల అభివృద్ధి సంస్థ, ఔత్సాహిక మహిళా సంఘాలు, ఆర్ట్స్ క్రాఫ్ట్స్, చేనేత, జౌళి సంస్థల ఉత్పత్తులు, కలంకారి వంటి స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ సమాచార పౌర సంభందాల శాఖ ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన పర్యాటక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎంఎస్ఎం ఇ క్లస్టర్‌లు తమ ప్రగతిని వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఆంధ్ర ప్రదేశ్ పెవిలియన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి భవన్ ఓ.ఎస్.డిలు మెట్టా రామ రావు, విజయ కుమార్, టి. శ్రీనివాస రావు, ఎపి ఐ సి ప్రత్యేక అధికారి కె. జయరావు, పెవిలియన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఎపి పర్యాటక శాఖ అధికారి జి. రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు వీడ్కోలు

విశాఖపట్నం: అగ్రిహాక్‌థాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడుకు బుధవారం విశాఖపట్నం విమానాశ్రయంలో ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు విడ్కోలు పలికారు. నగరంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ వ్యవసాయ సదస్సులో పాల్గొనేందుకు ఆయన సోమవారం విశాఖ నగరానికి విచ్చేశారు. బుధవారం ఉదయం ఐపిఐఐసి గ్రౌండ్స్‌లో అగ్రిహాక్‌థాన్ సదస్సును ప్రారంభించారు. అనంతరం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఉప రాష్ట్రతి సాయంకాలం గం. 4.30 ని.లకు విశాఖ విమానాశ్రయంనుండి బయలుదేరి న్యూఢిల్లీ వెళ్లారు. విమానాశ్రయంలో ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నౌకాదళ ప్రధానాధికారి, వైస్ అడ్మిరల్ కరమ్‌బీర్ సింగ్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, మహా విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం. హరినారాయణన్ ఇతర అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.




## నాకూ విశ్రాంతి అవసరమే..



కోల్‌కతా: నాకూ కచ్చితంగా విశ్రాంతి అవసరమే. నా దేహానికి విశ్రాంతి అవసరమని అనిపించినప్పుడు నేను దాని గురించి అడుగుతా. నేనేమీ రోబోను కాను. అని శ్రీలంకతో తొలి టెస్టు మ్యాచ్‌కు ముందు విలేకరులు నిర్వహించిన సమావేశంలో కోహ్లీ అన్నారు.

**రోబోను కాదు**

శ్రీలంకతో రెండు టెస్టుల తర్వాత సెలక్టర్లను విశ్రాంతి కల్పించాలని కోరారా అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ నాకు విరామం అవసరమని అనిపించినప్పుడు బీసీసీఐని కోరతానని అన్నారు.

**మీరూ తెలుసుకోవాలి**

నేనిప్పుడు చెప్పేది అందరికీ స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పాలి. అందరు క్రికెటర్లు ఏడాదికి 40 మ్యాచ్‌లు ఆడతారు. ముగ్గురికి విశ్రాంతి ఇస్తే వారి పని భారాన్ని పద్ధతిగా పంచుకోవాలి. 11 మంది ఆడతారు. కానీ ప్రతి ఒక్కరూ వన్డేల్లో 45 ఓవర్లు బ్యాటింగ్ చేయరు. టెస్టుల్లో ప్రతి ఒక్కరు 30 ఓవర్లు వేయరు. ఐతే క్రమం తప్పకుండా ఇదే పనిచేసేవారి పనిభారాన్ని గుర్తించాలి. శరీరం తిరిగి కోలుకోవాలి. అభిమానులు ఆటగాళ్లందరూ 40 మ్యాచ్‌లు ఆడారు అంటారు కానీ వారు క్రీజులో గడిపిన సమయం ఎంతో పట్టించుకోరు. అన్ని ఫార్మాట్లు ఆడేవారు అన్నిసార్లూ ఒకే స్థాయిలో ప్రదర్శన చేయలేరు అని కోహ్లీ సుదీర్ఘ వివరణ ఇచ్చారు.

## ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే



తణుకు : కృష్ణా జిల్లాలో జరిగిన పడవ ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వైఎస్సార్సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం తణుకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 21 మంది అమాయకులు మృతి చెందితే ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. అనుమతి లేని బోట్ల నిర్వహణ వెనుక ప్రభుత్వం పెద్దల హస్తం ఉందని, అవి ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. గోదావరి పుష్కరాల్లో 29మంది అమాయకులు చనిపోతే నేటికీ విచారణ పూర్తికాలేదని మండిపడ్డారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com